


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

వైసిపి ప్రభుత్వంలో బడుగు వర్గాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. వైఎస్ జగన్‌కు అధికారం పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది. ఇప్పుడు ఆ రాయిని రాష్ట్రంపై విసురుతున్నాడు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## యువగళం.. పీడిత జనగళం



యువగళం యాత్ర రెండోరోజున వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లోకేష్ బాబుని కలిసి తమ గోడు ఏకరువు పెట్టారు. వారి సమస్యలను శ్రద్ధతో ఆలకించిన యువనాయకుడు మంచికాలం త్వరలో రాబోతున్నాడని సైకో జగన్ పాలనను తరిమికొట్టేందుకు సిద్ధం కావాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. ప్రజలు రెండో రోజు ఆయన దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్యలు.

**రైతులకు లోకేష్ భరోసా**

అధికారంలోకి వస్తే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తానని పాదయాత్రలో జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. కనీసం ఒక్కపంటకైనా మద్ధతు ధర కల్పించారా.? కోర్టులో దొంగతనం చేసిన వ్యక్తి మనకు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నాడు. దొంగతనం కేసులో సీబీఐ చుట్టూ తిరుగుతూ రైతుల్ని మరిచిపోయాడు. గతంలో సుబాబుల్, టొమాటో ఇలా అన్ని పంటలకూ గిట్టబాటు ధరను టీడీపీ ప్రభుత్వం కల్పించింది. 80 శాతం మంది రైతులకు రుణరుణ మాఫీ చేశాం. ప్రతి కేబినెట్ మీటింగులో చంద్రబాబు రైతుల గురించి చర్చించి, రైతులు తరువాయి 2.16లో

### యువగళం పాదయాత్ర నేటి షెడ్యూల్

- ఉదయం 8 గంటలకు శాంతిపురం క్యాంప్ సైట్ నుండి పాదయాత్ర ప్రారంభం
-ఉదయం 8.45 గంటలకు మహిళతో ముఖాముఖి
-ఉదయం 9.45కు సండే మార్కెట్ వద్ద పబ్లిక్ తో వాకింగ్ ఇంట్రాక్షన్
-మధ్యాహ్నం 12.15 నిమిషాలకు కుతెంగెట్టపల్లి మిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులతో సమావేశం
-మధ్యాహ్నం 12.45కు కుతెంగెట్టపల్లి జంక్షన్ వద్ద భోజన విరామం 2లో





బెంగుళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నందమూరి తారకరత్నను పరామర్శించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. అనంతరం తారకరత్న భార్య అలేఖ్య, తండ్రి మోహన కృష్ణలతో పాటు ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన చంద్రబాబు. తారకరత్నకు అందుతున్న చికిత్స గురించి వైద్యులతో చంద్రబాబు మాట్లాడారు.

## వివేకా హత్య కేసులో డ్రామాలన్నింటికి కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్

వివేకానందరెడ్డి హత్యపై మొదటి నుంచి అన్ని వేళ్లు వైయస్ కుటుంబం వైపే చూపిస్తున్నాయి. హత్య జరిగిన రోజు చంద్రబాబు, టీడీపీ నేతలకు ఆపాదిస్తూ వైసీపీ నేతలు మాట్లాడారు. మరుసటి రోజు గుండెపోటంటూ డ్రామాలాడారు. ఈ డ్రామాలన్నింటికి కేరాఫ్ అడ్రస్ తాడేపల్లి ప్యాలెస్. గొడ్డలి పోటును గుండెపోటుగా ప్రచారం చేసిన వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, సీబీఐ విచారణ జరపాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోర్టులో పిటిషన్ వేసి అధికారంలోని రాగానే వెనక్కు తీసుకున్న వైసీపీ అధినేత వైయస్ జగన్‌రెడ్డిని కూడా సీబీఐ అధికారులు విచారించాలి. హత్యలు చేయించడం, వ్యవస్థల్ని బ్లాక్‌మెయిల్ చేయడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య. వివేకా హత్యపై న్యాయస్థానం ఆదేశాలతో విచారణ చేపట్టిన సీబీఐ అధికారులను కూడా వైసీపీ నేతలు బెదిరించారు. 2019లో కడప ఎంపీ స్థానానికి పోటీచేస్తూ అవినాష్‌రెడ్డి ఇచ్చిన అఫిడవిట్‌లో స్థిర, చర ఆస్తుల విలువ రూ.18 కోట్ల 69 లక్షలుగా, అప్పులు రూ.2 కోట్ల 28 లక్షలుగా తెలిపారు. ఇటువంటి వ్యక్తి రూ.40 కోట్లు ఎలా తీసుకొస్తాడు? దీనివెనుక ఉన్న కింగ్‌పిన్ తరువాయి 2లో

# యువతకు భరోసా యువగళం

గత మూడేన్నరేళ్ల నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక నిరుద్యోగ యువత పరిస్థితి దయనీయంగా ఉంది. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1 న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారింది.ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి చెప్పారు. %జ.వీ.ň.జు% నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 2022 నాటికి 7.7 శాతానికి పెరిగింది. టీడీపీ 5 ఏళ్ల పాలనలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డే అసెంబ్లీలో చెప్పారు. జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తితో మూడున్నరేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మందికి ఉపాధికి గండి కొట్టారు. అదానీ డాటా సెంటర్ రూ.70వేలకోట్లు, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ రూ.15వేలకోట్లు, లులూ గ్రూప్, రూ.2వేల కోట్లు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మెడ్ టెక్ జోన్, సింగపూర్ స్టార్టప్ సంస్థలు రూ.50వేలకోట్లు, హెచ్ సీఎల్, ఐబిఎం, ఫిన్ టెక్, హెచ్‌ఎస్ బిసి, విశాఖ రుషికొండ ఐటి సెజ్ లో 14కంపెనీలు, గన్నవరం మేధా టవర్స్ లో ఐటి కంపెనీలుపొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేశారు.టీడీపీ హయాంలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి ?18 వేల ఉద్యోగాలిచ్చాం. కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదు.ఐటి అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు, స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64,000 ఉద్యోగాలిచ్చాం. జగన్ రెడ్డి ఐటి కంపెనీలు తరిమేసి, స్కిల్ డెవలప్ మెంట్ ని నిర్వీర్యం చేశారు.నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులిచ్చారు? ఎంతమందిని ?కాంట్రాక్టర్లుగా తయారు చేశారు ?మేం నిరుద్యోగ యువతకు 6 లక్షల మందికి ప్రతి నెలా రూ. 2 వేలు ఇస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, తరువాయి 2లో

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

అవినీతి పాలనకు అంతిమ రోజులు దగ్గర పడ్డాయి. వైసిపి ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోంది. నిత్యావసరాల ధరల పెంపులో వైసీపీ ప్రభుత్వం రాకెట్‌తో పోటీపడుతోంది.

- గుండా లక్ష్మీదేవి, మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం



## పాదయాత్రకు సంఘీభావంగా యువదళం



యువగళానికి 'దళం'తోడైంది. మేము సైతం అంటూ నినదించింది. జిల్లా వ్యాప్తంగా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా టీడీపీ శ్రేణులు వినూత్న కార్యక్రమాలు చేపట్టాయి. అన్ని నియోజకవర్గాల్లో నాయకులు, కార్యకర్తలు సంఘీ భావ యాత్రలు, ఆలయాల్లో పూజలు నిర్వహించారు. బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి బేబి నాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్షుంనాయుడు అధ్వర్యంలో వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు జరిపారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ 101 కొబ్బరికాయలు కొట్టారు. కోట ప్రాంగణంలో ఏర్పాటుచేసిన యువగళం ఆర్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు రంగు బెలూన్లు వదిలి టీడీపీ శ్రేణులు సందడి చేశాయి. జిల్లాలో కీలక నాయకులు కుప్పంలో లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. లోకేష్‌ను కలిసిన వారిలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, కడగల ఆనంద్‌కుమార్, గేదెల రాజారావు తదితరులు ఉన్నారు.

## యువగళం పాదయాత్రకు నాయకుల సంఘీభావం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో కుప్పం నుంచి చేపడుతున్న పాదయాత్రకు (యువ గళం ) సంఘీభావం తెలిపేందుకు కురుపాం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి తోయక జగదీశ్వరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. యువత భవిష్యత్తు కోసం 400 రోజులు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని, అందుకోసం యువత, నిరుద్యోగులు, మహిళలు పెద్ద సంఖ్యలో మద్దతు తెలిపారు.

## పాదయాత్ర విజయం కోరుతూ ప్రత్యేక పూజలు

టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం విజయవంతం కావాలని నియోజకవర్గ టీడీపీ శ్రేణులు దుర్గాదేవి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ పాదయాత్ర యువతకు అండగా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ.చెల్లయ్య డి.ఈశ్వర్రావు, వి.బాలు, ఈశ్వర భరత్, జీఎస్ నాయుడు, గణేష్, సత్యనారాయణ, భూపాల్ నాయుడు, రమేష్, శ్రీనాథ్, పవన్ తదితరులు ఉన్నారు.



## లోకేష్ పాదయాత్ర విజయవంతమవ్వాలి

విజయనగరం జిల్లా మెంటాడలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. మెంటాడలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, దుర్గమ్మ గుడిలో పూజలు చేశారు. తెలుగుదేశం పార్టీ మెంటాడ మండల అధ్యక్షుడు చలుమూరు వెంకట రావు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ అరుకు పార్లమెంటరీ అధికార ప్రతినిధి గొర్లె ముసలి నాయుడు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి రాజగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి సిరుపరుపు గురు నాయుడు, పార్టీ సీనియర్ నాయకులు గెద్ద అన్నవరం, కొరుపిల్లి చిన్నమనాయుడు, లోకేష్ యువసేన అధ్యక్షుడు గర్ల కాశీ, యూత్ అధ్యక్షులు పెదమేడపల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్రి నాయుడు, తాడ్డి తిరుపతి పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు మద్దతుగా ర్యాలీ, పూజలు

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, సైకో పోవాలి సైకిల్ రావాలని, ఎన్ని ఆంక్షలు విధించిన లోకేష్ బాబు పాదయాత్ర ముందుకు సాగాలని టిడిపి బొబ్బిలి నియోజకవర్గ ఇంచార్జి రంగారావు (బేబి నాయన ) అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు మద్దతుగా శుక్రవారం బొబ్బిలి లో భారీ ఎత్తున పట్టణం లో ర్యాలీ నిర్వహించి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వాలని శ్రీ శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొబ్బరికాయలు కొట్టారు. తరువాత బొబ్బిలి కోటాలో యువ గళం చూడచక్కగా లోగో ను అమర్చారు. ఈ సందర్భంగా బేబీ నాయన మాట్లాడుతూ 400 రోజులు, 4000 కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతంగా సాగాలని, టీడీపీ అధికారంలోకి రావాలని కోరారు. రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడంతో పాటు ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందించేందుకు తిరిగి టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. యువతకు అండగా నిలిచేందుకు యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాదయాత్ర కుప్పం నుంచి శ్రీకాకుళం వరకు విజయవంతం కావాలని టిడిపి అరకు పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని చింతపల్లి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి నీ ఆ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన చనిపోవాలంటే లోకేష్ బాబు 400 రోజులు పాదయాత్ర చేపట్టి, రాష్ట్ర భవిష్యత్తు ప్రజలకు వివరించాలని ఆమె కోరారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని అటువంటి పాలనకు సమర గీతం పాడాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. పాదయాత్రతో వైకాపా నాయకులలో భయం నెలకొందని ఆమె మండిపడ్డారు.

## యువగళంతో మొదలైన దడ



నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 4000 కిలోమీటర్లు, 400 రోజులు సాగే యాత్ర చరిత్రాత్మమైనదని, వైసీపి గుండెల్లో గుబులు పుట్టించే రోజులు ప్రారంభం అయ్యాయని మన ప్రియతమా యువనేత, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర పురోగతి కోసం సాగించే ఈ యాత్రను అన్నీ వర్గాల ప్రజలు స్వాగతించాలని జయప్రదం చేయాలని కొరుతూ ఈ పాద యాత్రకు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా సక్సేస్ అవ్వాలని టిఎన్ టియుసి పాడేరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి అధ్వర్యంలో శుక్రవారం స్థానిక కొయ్యూరు దుర్గమ్మ అమ్మవారికి 101 టెంకాయలు కొడుతూ పూజలు చేశారు. మాజీ ఎంపిటీసి శివరామరాజు, రవణాపల్లి సర్పంచ్ కాటూరి చంద్రరావు పాల్గొన్నారు.

## అరకులో విదేశీ పర్యాటకుల సందడి



ముంచంగిపుట్టు,ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతమైన ఒనకఢిల్లీ వారపు సంతలో విదేశీ పర్యాటకులు సందడి చేశారు. ఇంగ్లండ్, లండన్, ఇటలీ, ఇజ్రాయిల్, ఆస్ట్రేలియా, అమెరికా తదితర దేశాల నుంచి విదేశీ పర్యాటకులు వారపు సంతకు పెద్ద సంఖ్యలో వచ్చారు. వారంతా సంతలో విక్రయించే వస్తువులను ఆసక్తిగా తిలకించి కొనుగోలు చేశారు. డుడుమ జలపాతంతో పాటు పరిసర ప్రకృతి అందాలను చూసేందుకు ఈ ప్రాంతంలో కొద్ది రోజులు గడుపుతామని విదేశీ పర్యాటకులు తెలిపారు.

## యువగళానికి సంఘీభావ యాత్ర

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు అధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర భోగాపురం మండలం పోలిపల్లి నుంచి పూల్ బాగ్ కాలనీ హజరత్ తాజుద్దీన్ బాబా దర్గా వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని కోరారు. అధికార పార్టీ జీఓ నెంబరు 1 తీసుకొచ్చి ప్రతిపక్షాలు గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సువ్వాడ రవిశేఖర్, లెంక అప్పలనాయుడు పాల్గొన్నారు.



గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి పాలనలో రాష్ట్రం పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయింది. భరోసా కేంద్రాల్లో రైతులను నిలువునా దోచేస్తున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే దౌర్జన్యాలు, కేసులు.
-నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

## యువగళం పాదయాత్రలో లోకేష్, బాలయ్యలతో మొడియం అడుగులు



యువనేత లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణలతో పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు

తెలుగుదేశం పార్టీ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రలో యువనేత నారా లోకేష్ బాబుతో కలిసి పోలవరం మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు అడుగులు కలిపారు.ఈసందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం,కుప్పంలో మొదలైన యువగళం పాదయాత్ర ప్రారంభం నుంచి లోకేష్ బాబు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నట్లు తెలిపారు.ఈనేపథ్యంలో లోకేష్ బాబు,బాలయ్య బాబు ఆప్యాయంగా పలకరించినట్లు తెలిపారు.తొలుత పోలవరం నియోజకవర్గ టిడిపి పరిస్థితులను వారికి వివరించినట్లు తెలిపారు.తొలిరోజు పాదయాత్రలో సుమారు 9 కిలోమీటర్ల దూరం యువనేతతో కలిసి ప్రయాణం చేసినట్లు మొడియం తెలిపారు.పాదయాత్రలో లోకేష్ బాబుకు బ్రహ్మరథం పడుతున్నారని, జన ప్రభంజనం నడుమ పాదయాత్ర కొనసాగిందని తెలిపారు.పోలవరం నియోజకవర్గ మొడియం యువసేన కూడా పాదయాత్రలో పాల్గొన్నారు.

## యువగళంలో శ్రీభరత్, ఆరిమిల్లి



నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా మొదటి రోజు కుప్పం నియోజకవర్గలో ప్రారంభించిన సందర్భంగా పాదయాత్రలో విశాఖపట్నం తెలుగుదేశం నాయకులు, గీతం యూనివర్సిటీ ఛైర్మన్ మతుకుమిల్లి శ్రీభరత్‌తో పాటు తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ముందుగా నారా లోకేష్ చేపట్టిన ఈ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం కుప్పంలో జరిగిన బహిరంగ సభలో తణుకు నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావుళ్లమ్మ ఆలయంలో పూజలు

నారా లోకేష్ కుప్పంలో ప్రారంభించిన పాదయాత్రకు సంఘీభావంగా భీమవరం నియోజకవర్గ టిడిపి తెలుగుయువత ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని మావుళ్ళమ్మ దేవాలయంలో చెరుకుపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో 108 కొబ్బరికాయలు కొట్టి పూజలుచేశారు. ర్యాలీలో పాల్గొన్న మెంటే పార్థసారథి మాట్లాడుతూ యువ నాయకుని పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ గ్రామదేవత మావుళ్ళమ్మ వారికి ప్రత్యేకపూజలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో రేవు వెంకన్న, కౌరు పృథ్వీ శంకర్, బొడ్డు మోహన్, కోళ్ల నాగబాబు, కొయ్యలగడ్డ గణపతి, పట్టణ తెలుగుయువత ములుగుర్తి శివాని, మద్దుల మూర్తి , రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేసిన జగన్

- యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి
- మద్దతుగా కాకినాడలో భారీ పాదయాత్ర

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ బాబు రాష్ట్ర వ్యాప్తంగా 400 రోజులు 4000 వేల కిలోమీటర్లు నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు మద్దతుగా కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆదేశాల మేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గంలో భారీ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక మెయిన్ రోడ్డు టౌన్ హాలలో తెలుగు యువత కాకినాడ పార్లమెంటరీ అధ్యక్షులు యనమల శివరామకృష్ణ, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, జెండా ఊపి యువగళం పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తూ అనేక మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, జగన్ రెడ్డి దుర్మార్గపు అరాచక పాలనలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఏదో రకంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నారా లోకేష్ బాబు చేపడుతున్న యువగళం పాదయాత్రకు మద్దతుగా నియోజకవర్గం ఇంచార్జ్ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరంలో పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జగన్ రెడ్డి దుర్మార్గ పాలనలో నేడు ప్రతి ఒక్కరూ



ఏదోరకంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.యనమల శివరామకృష్ణ మాట్లాడుతూ ఆనాడు జగన్ రెడ్డి ఇచ్చిన మోసపోతే హామీల్లో నేడు ఒకటీ అమలు కావడం లేదని, 2.5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని యువతను మోసం చేసాడని విమర్శించారు. వనమాడి మోహన్ వర్మ మాట్లాడుతూ వైసిపి దుర్మార్గపు పాలనలో తమ హక్కుల్ని కోల్పోయిన ప్రతి ఒక్కరి గళమే లోకేష్ బాబు నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రని అన్నారు.

## నియంతృత్వ పాలనకు పతనం తప్పదు



చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న టీడిపి నాయకులు

యువగళం పాదయాత్రలో లోకేష్ వేసిన తొలి అడుగు జగన్ నియంతృత్వ ప్రభుత్వ పతనానికి నాంది అని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలోని లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో యువగళం పాదయాత్ర నిరాటంకంగా సాగి విజయవంతం కావాలని టీడీపీ కార్యర్తలతో కలిసి పూజ చేయించారు. కార్యక్రమంలో బన్నే వీరాస్వామి, పరసా శ్రీనివాసరావు, గవర వేంకటేశ్వరరావు, కంచు శ్రీను, కంచు గిరి, శెట్టి నాగరాజు, ఆవలపాటి శ్రీహరి, మోరంపూడి రమేష్, బన్నే వేంకటేశ్వరరావు, మోదుగు ముత్తయ్య, మోదుగు చిన్నా, కంచు మల్లయ్య ఇంకా పెద్ద సంఖ్య లో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభయాంజనేయ ఆలయంలో పూజలు

గళం పాదయాత్ర విజయవంతం కావాలని కలిదిండి టిడిపి మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు అన్నారు. కలిదిండిలో కొలువై ఉన్న శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. పోకల జోగిరాజు మాట్లాడుతూ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు. లోకేష్ పాదయాత్ర కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, రాబోయే ఎన్నికలలో టిడిపి పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఎన్ చంద్రకళాధరావు, నున్న రమాదేవి, ముద్దం భోగేశ్వరావు, పల్లభనేని సత్యనారాయణ , గూడవల్లి శ్రీనివాసరావు, పరసా వెంకటస్వామి, యలవర్తి వెంకటేశ్వరరావు, నున్న సుబ్రహ్మణ్యం, మేకా భోగేశ్వరరావు, మోహన్ రావు, మహేష్, శ్రీనివాస్ చక్రవర్తి, అబ్బులు, సిహెచ్ రాజు, సిహెచ్ శ్రీనివాసరావు, పాము పెద్దిరాజు, ప్రసాద్, మేకా విజయ్, పిల్లారిశెట్టి శేఖర్, బట్రాజు యేసు బాబు, బోయిన గోవిందు, రాములు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో కదంతొక్కిన పశ్చిమ నేతలు

యువగళం పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపేందుకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, తణుకు



యువగళం పాదయాత్రలో పాల్గొని లోకేష్‌కు సంఘీభావం తెలుపుతున్న బడేటి

నియోజకవర్గ ఇంచార్జి ఆరమిల్లి రాధాకృష్ణ, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ బడేటిరాధాకృష్ణ, ఏలూరు పార్లమెంట్ మాజీ ఎంపీ మాగంటి బాబు తదితర నాయకులు తరలి వెళ్లారు. యువనేత లోకేష్‌తో కదం కలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు మరికొన్నిచోట్ల ర్యాలీలు నిర్వహించి సంఘీభావం తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి ముఖ్య నాయకులు, అభిమానులు యువగళం తొలిరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



దుష్టపాలనకు చరమగీతం పాడేందుకే యువనేత లోకేశ్ పాదయాత్ర చేపట్టారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం పాదయాత్ర ఆగదు.

– గద్దె రామ్మోహన్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే



## టిడిపిలో చేరిన వైసిపి నాయకుడు

జగ్గయ్యపేట పట్టణం మూడో వార్డుకు చెందిన చింతల పుల్లయ్య వైసిపి నుంచి టిడిపిలో చేరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, యువ నాయకులు నెట్టెం శివరాం, శ్రీరాం ధనుంజయ చిన్నబాబు ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చింతయ్య మాట్లాడుతూ ఇటీవల అధికార పార్టీ వారు మాయమాటలు చెప్పి తనను పార్టీలో చేర్చుకున్నారని. తాను ఎప్పుడు టిడిపి వాడినేనన్నారు.

## కొడాలి, పేర్ని నానీలు నోరు అదుపులో పెట్టుకోవాలి

'మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని ఆబోతుల్లా వ్యవహరిస్తున్నారు. పేర్ని నాని అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోవాలి' అని మాజీ మంత్రి జవహర్ హెచ్చరించారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన చేస్తూ 'లోకేశ్ పాదయాత్రలో ప్రజలు, దళితులు పెద్ద సంఖ్యలో పాల్గొంటే వారిని దద్దమ్మలంటారా? జగన్ పాద యాత్ర ఎందుకు చేశారు? రాష్ట్ర ప్రజల కష్టాలు. బాధలు తెలుసుకుని, దళితుల మానప్రాణాల రక్షణకు భరోసా ఇచ్చేందుకే లోకేశ్ పాదయాత్ర చేస్తున్నారు. పాదయాత్రలో లోకేశ్ సంధించిన బాణాలు చూసి వైసిపి నేతలు భయపడుతున్నారు' అన్నారు.

## ఎమ్మెల్యే కైలే అనిల్ ఇంట్లో చోరీ

కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లోని ఎస్ఎన్ పాలెం శివారు కాలనీలో జాతీయ రహదారి పక్కనున్న పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌కు చెందిన ఇంట్లో చోరీ జరిగింది. పనిమనిషి ఇంటి తలుపులు తెరిచి చూడగా వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడి ఉండటంతో చోరీ జరిగిన విషయాన్ని అనిల్ కుమార్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. ఎమ్మెల్యే తల్లిదండ్రులు 15 రోజుల క్రితం కుమారుల వద్దకు వెళ్లడంతో వారికి సమాచారమందించారు. అనిల్‌కుమార్ సోదరుడు జగదీష్ ఫిర్యాదు మేరకు వీరవల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. కుటుంబసభ్యులు ఇంటికొచ్చి పరిశీలించగా, 2 కాసుల బంగారం, రూ.10 వేల నగదు చోరీ జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. క్లూస్ టీం సాయంతో వేలిముద్రలను సేకరించినట్టు తెలిపారు. చోరీ జరిగిన ఇంటిని, ఘటనా స్థలాన్ని గన్నవరం డీఎస్పీ విజయపాల్ పరిశీలించి జంక్షన్ సీఐ నరసింహమూర్తి, వీరవల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం, హనుమాన్‌జంక్షన్ ఎస్సై వెంకటేశ్వరరావుకు సూచనలు చేశారు.

## రాక్షస పాలన అంతానికే పాదయాత్ర

లోకేశ్ చేపట్టిన పాదయాత్రతో జగన్ రాక్షస పాలన అంతం తథ్యమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. కుప్పంలో ప్రారంభమైన పాదయాత్రలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, పరుచూరి ప్రసాద్ పాల్గొన్నారు.

# విజయీభవ

**యువగళం విజయవంతానికి ప్రత్యేక పూజలు**



గుడ్లవల్లేరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న టిడిపి నేత రాము

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలంటూ నాయకులు శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు.

మచిలీపట్నంలోని శిడింబి అగ్రహారం జోడుగుళ్లలో పరమశివుడికి అభిషేకాలు, వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు వేమూరి రామకృష్ణారావు, పి.వి.ఫణికుమార్, అంబటిపూడి నాగలక్ష్మి, బృందావనం శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేశ్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలంటూ బందరు మండలం కరగ్రహారంలో టిడిపి నాయకుడు బత్తిన నాగరాజు ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. రూరల్ మండల అధ్యక్షుడు కుంచే నాని, తలారి సోమశేఖర్, షేక్ జమాల్, పామర్తి సాయి, పండే రూబెన్, మహమ్మద్ ఆలియా, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

మంచి పనికి దేవుడి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని, రాష్ట్ర ప్రజల హితం కోరి యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని దేవుని ప్రార్థిస్తున్నానని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము అన్నారు. యువగళం యాత్ర విజయవంతం కావాలని కోరుతూ గుడ్లవల్లేరు వేణుగోపాలస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అర్చకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అగ్నిహోత్రం ఫణిగోపాల్, గౌతమేశ్వరరావు, రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు, దేశకాచార్యులు తదిరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టిడిపి నాయకులు పెడనలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకేశ్ పాదయాత్రకు సంఘీభావంగా ప్రదర్శన జరిపారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డు వేణుగోపాలరావు నాయకత్వంలో వహాబ్ ఖాన్, చందన నారాయణరావు, కమ్మగంటి బాబు, హమీదుల్లా, ఖుర్షిద్ బేగం, వేములమడ జనార్ధన్, తమ్మా జిమయ్య, వీణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టిడిపి మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కార్యదర్శి నంబూరి రాకేష్ ఆధ్వర్యంలో నందివాడ ఎన్టీఆర్ విగ్రహం నుంచి జనార్ధనపురం పుట్టలమ్మ దేవాలయం వరకు ప్రదర్శన జరిపారు. యాత్ర పరిపూర్ణంగా విజయవంతం అవ్వాలంటూ పుట్టలమ్మకు 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అభద్రతాభావంతోనే విమర్శలు

లోకేశ్ పాదయాత్రపై మాట్లాడే నైతిక హక్కు వైసిపి ప్రజాప్రతినిధులకు లేదని టిడిపి తెలుగు రైతు కృష్ణా జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, జిల్లా ప్రచార కార్యదర్శి పీవీ ఫణికుమార్ అన్నారు. బందరులోని పార్లమెంటరీ టిడిపి కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేలు పేర్ని నాని, కొడాలి నాని నోటికి హద్దు, అదుపు లేకుండా విమర్శలు చేస్తే టిడిపి శ్రేణులు సహించవన్నారు. లోకేశ్ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం చూసి వైసిపి ప్రజాప్రతినిధులకు, మంత్రులకు అసహనం పెరిగి అభద్రతాభావంతో మాట్లాడుతున్నారన్నారు. అసలు రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో పోటీ చేయని షర్మిలయే పాదయాత్ర చేసినపుడు పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసి, గ్రామాల్లో వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేయించి, రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులు తెచ్చి పంచాయితీ, పట్టణాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన లోకేశ్ చేస్తే తప్పేంటి అన్నారు. అన్న వదిలిన బాణం అంటూ షర్మిల ఏ ప్రయోజనం కోసం ఆనాడు పాదయాత్ర చేసిందో కొడాలి నాని, పేర్ని నాని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై నారా లోకేశ్ సంధించిన బాణాలు చూసి వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, మంత్రులు భయపడుతున్నారని, వారికీ ఓటమి భయం పట్టుకుందన్నారు. లోకేశ్‌ను విమర్శించే స్థాయి ముఖ్యంగా కొడాలి నాని, పేర్ని నానిలకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పామర్తి లక్ష్మణ్, కొక్కు జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడు పై కేసులు పెట్టడం సిగ్గుచేటు

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల బ్రహ్మరథం పట్టడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా స్పందన చూసి ఓర్వలేక పోలీసుల అండదండలతో పోలీసుల వైఫల్యాన్ని ప్రశ్నించినందుకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుపై కేసులు పెట్టడం వైసిపి ప్రభుత్వం చేతకానితనానికి ఇదొక నిదర్శనం అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం పెనుకొండ పట్టణంలోని సవితమ్మ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ వర్గం కూడా ప్రశాంతంగా లేదని లోకేష్ అధికారం ఆశించి యాత్ర చేయడం లేదని భావితరాల భవిష్యత్తు కోసం , యువత కోసం, ప్రజలకు భరోసా కల్పించేందుకు యువగళం పాదయాత్ర ప్రారంభించారన్నారు. మీరు ఎన్ని కేసులు పెట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులు గానీ కార్యకర్తలు గాని ఎవరూ భయపడే ప్రసక్తే లేదని పాదయాత్రను విజయవంతం చేసి తీరుతామని వైసిపి ప్రభుత్వం పై మండిపడ్డ సవితమ్మ మండిపడ్డారు.



యువనేత నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్రకు రాయలసీమలో మంచి ఆదరణ లభిస్తోంది. అది చూసి ఓర్వలేకే వైసిపి పెద్దలు విమర్శలు చేస్తున్నారు.

– అమీర్‌బాబు, టిడిపి కడప జిల్లా నేత





## ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

రానున్న ఎన్నికల్లో పెనుకొండ కోటపై టీడిపి జెండా ఎగురవేయడానికి అన్ని విధాలా సమాయత్తం కావాలని నియోజకవర్గ ఇన్‌చార్జి పార్థసారథికి అధినేత చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. వన్ టూ వన్ కార్యక్రమంలో భాగంగా అధినేత చంద్రబాబుతో పార్థసారథి సమావేశమయ్యారు. నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను పార్థసారథి ఆయనకు వివరించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో వస్తున్న స్పందనను చంద్రబాబుకు వివరించారు. రానున్న ఎన్నికల సమయం చాలా కీలకమైనదని, ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేలా కార్యకర్తలను సంసిద్ధం చేయాలన్నారు. వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల సమస్యలపై దృష్టి సారించి పోరాటం చేయాలని దిశానిర్దేశం చేశారు.

## పాతూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



పెనుగొండ నియోజకవర్గం సోమందేపల్లి గ్రామంలో పాతూరులో శనివారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం నిర్వహించారు. పెనుగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జి సురేష్, గుట్ట గోవిందు, అశ్వర్థ, మండల కార్యదర్శి సూరి, బూత్ కన్వీనర్ కిష్టప్ప, డోల్ సూరి, శ్రీనివాసులు, నాగి నాయన చెరువు రామంజి, గంగారాం, నరసింహులు, టిడిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే..

ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం చేయాలని టిడిపి డోన్ నియోజకవర్గ నాయకులు ఆకాంక్షించారు. తెలుగు యువత ఆధ్వర్యంలో ప్యాపిలి మండలానికి చెందిన టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరరావు యాదవ్, తెలుగు యువత నాయకులు చెల్లా అను దీప్ ఆధ్వర్యంలో నాయకులు రఘు గిరిధర్ యాదవ్, జక్కసానిగుంట్ల మహేష్, మెట్టుపల్లి సుదర్శన్, ఏనుగు మరిరావు, మాధవరాజు, గార్లదిన్నె ప్రణీత్, గుడిపాడు ఓబులేసు వినోద్, కలచెట్ల మహేంద్ర కుప్పంకు బయల్దేరి వెళ్లారు. వై.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే లోకేశ్ ఈ యాత్ర చేపట్టారన్నారు.

# 'యువగళం' విజయానికి పూజలు

### ఆలయాల్లో టీడిపి నేతల ప్రత్యేక పూజలు

నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం యాదలంకపల్లి, కృష్ణాపురం పంచాయతీలోని సత్యమ్మ గుడిలో 111 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలనను అందించడం మరిచిపోయి విధ్వంసాలు, కుట్రలు, దాడులు, అక్రమ కేసులను ప్రోత్సహించడం మొదలు పెట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు, రైతాంగానికి, ఉద్యోగస్తులకు చేసిందేమిలేదని, ప్రశ్నిస్తే అంతం చేయడం పనిగా పెట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వం హయాంలో సామాన్యుడు సంతోషంగా ఉన్నాడని, ఒక్క అవకాశం ఇచ్చిన పాపానికి పక్క రాష్ట్రాలకు పారిపోయి బతకాల్సిన పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అనవసరమైన జీవోలు తెచ్చి కోర్టుల్లో అప్రతిష్టపాలు అవుతోందన్నారు. ప్రజా సమస్యలపై పోరాడటానికి, నేనున్నానంటూ భరోసా ఇవ్వడానికి లోకేశ్ వస్తుంటే అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నం చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. యువగళం పాదయాత్ర 400 రోజులు, 4వేల కిలోమీటర్లు సాగుతుందని, రాష్ట్రాభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ పాదయాత్రను విజయవంతం చేసి లోకేశ్‌కు అండగా నిలబడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరస్వతి, క్రిష్టప్ప, ఆంజనేయులు, శివారెడ్డి, రమణారెడ్డి, శివరాం, వెంకట, మల్లి, సంజీవప్ప, ఆది, పరందమా, లింగానాయుడు, సురేంద్ర, చిరు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



బుక్కపట్నంలో కొబ్బరికాయలు కొడుతున్న టిడిపి నాయకులు



దాదులూరులో కొబ్బరికాయలు కొడుతున్న టిడిపి నేతలు

**రాప్తాడులో..**

నారా లోకేశ్ పాదయాత్ర సజావుగా, నిర్విఘ్నంగా కొనసాగాలని, రాప్తాడు నియోజకవర్గంలోని టిడిపి పటిష్టవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ కనగానపల్లి మండలం దాదులూరులో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదులూరు ఆలయంలో పూజలు చేసి 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ యాతం పోతలయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నరసింహ యాదవ్, లింగామయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో మేముసైతం



యువగళం ప్రారంభోత్సవంలో కర్నూలు టిడిపి నాయకులు



యువగళం ప్రారంభోత్సవంలో కుప్పం టిడిపి నాయకులు

ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రారంభించిన 'యువగళ' పాదయాత్రలో టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీలు ఎన్ఎండీ ఫరూక్, బీటీ నాయుడు, టిడిపి ఇన్‌చార్జులు బుడ్డా రాజశేఖరరెడ్డి (శ్రీశైలం), టీజీ భరత్ (కర్నూలు), కేఈ శ్యాం బాబు (పత్తికొండ), ఆకేపోగు ప్రభాకర్ (కోడుమూరు), డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు), పి.తిక్కారెడ్డి (మంత్రాలయం), కె.మీనాక్షి నాయుడు (ఆదోని), కోట్ల సుజాతమ్మ (ఆలూరు), ధర్మవరం సుబ్బారెడ్డి (డోన్)తో పాటు పలువురు ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

**పాదయాత్రలో కుప్పం నాయకులు**

'యువగళం' పాదయాత్రలో పాల్గొన్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు. పాదయాత్ర ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి విచ్చేశారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

> వైసిపి తమను ఎలా మోసం చేసిందో ఒక్కొక్కరు చెప్పి, కన్నీటి పర్యంతమవుతుంటే ప్రతి ఒక్కరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నాను.
>
> – నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## కుప్పంలో అచ్చెన్నాయుడుపై కేసు నమోదు



రాష్ట్ర మాజీ మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు అచ్చెన్నాయుడుపై శుక్రవారం కుప్పం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. నారా లోకేష్ యువగళం సభలో పోలీసులను కించపరిచే విధంగా అచ్చెన్నాయుడు మాట్లాడడంపై పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్షన్ 153 ఐపీసి కింద కేసు నమోదు అయ్యింది.

## రెండవ రోజు లోకేష్ పాదయాత్ర



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం రెండో రోజు పాదయాత్రను ప్రారంభించారు. పిఈఎస్ మెడికల్ కళాశాల నుండి శాంతిపురం వరకు కొనసాగనుంది.

లోకేష్ ప్రజలతో సెల్ఫీలు దిగుతూ ఉత్సాహంగా పాదయాత్ర చేశారు. ప్రజల తమ కష్టసుఖాలు యువనేతతో పంచుకున్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని వారికి భరోసా ఇస్తూ ముందుకు కదిలారు. దాడిపొడవునా ప్రజలు పూలు జల్లి స్వాగతం పలికారు. సుమారు 11 కిలోమీటర్లు పాదయాత్రలో గణేష్ పురం, కడపల్లి, పోడూరు, ఏడవమైలు, మొరసనపల్లి, తుంసి, అబకలదొడ్డి గ్రామాల మీదుగా శాంతిపురం చేరుకున్నారు.

## పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని తిమ్మసముద్రం ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడుతారని టిడిపి నాయకులు శివ కుమార్ నాయుడు, శివరాం నాయుడు, మాలేపాటి సురేష్ నాయుడు, చంద్రశేఖర్ రాజు, మస్తాన్ బాబు, రాజగోపాల్ తదితరులు తెలిపారు. 101 టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. విజయవంతంగా పాదయాత్ర జరగాలని కోరారు.

# రానున్నది టీడీపీ ప్రభుత్వం



ఆలూరు: టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగలం పాదయాత్ర విజయవంతం కావాలంటూ ఆలూరు టీడీపీ ఇందార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టీడీపీ నేత రఘుప్రసాద్ రెడ్డి అధ్వర్యంలో స్థానిక సుంకులమ్మ అవ్వ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారుతుతాయాని వైసీపీ ప్రభుత్వ నికి ఇక్క గడ్డుకాలమే అన్నారు. అనంతరం పాదయాత్ర కు మద్దతుగా ర్యాలీ చెప్పట్టారు. కార్యక్రమంలో నా నారాయణ, నెట్టప్ప, జిలా నాగరాజు, సురేంద్ర, పట్టణ నాయకులు రామాంజనేయులు, లక్ష్మీపతి, హనుమప్ప, నరసప్ప, విష్ణువర్ధన్ రెడ్డి, బాస్కర్, సోమశేకర్ నాయుడు, చంద్ర శేఖర్, మహేష్, శివ, ముద్దురంగ, పాల్గొన్నారు.

## వైసీపీ నేతల వెన్నులో వణుకు



విజయవాడ జిల్లా ఆటోనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ మాజీ డైరెక్టర్ లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటానికి, ప్రజలకు భరోసా కల్పించడానికి, వారికి ధైర్యం చెప్పి మీ వెంట తెలుగుదేశం పార్టీ ఉంటుందని చెప్పడానికి, మా యువ నాయకుడు నారా లోకేష్ "యువగళం" పేరుతో పాదయాత్ర చేపడితే జగన్ రెడ్డికి, వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులకు వెన్నులో వణుకు పుట్టుకొస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభలకు వస్తున్న ప్రజాదరణ, ప్రజల ఆశీస్సులు చూసి ఓర్వలేక జగన్ రెడ్డి పేపర్ పులులను ఉసిగొలుపుతున్నాడన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా బిసి గౌడ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు పాల్గొన్నారు.

## 101 కొబ్బరికాయలు కొట్టిన టీడీపీ నాయకులు

గరుగుబిల్లి మండలం తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నారాలోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. 101 కొబ్బరికాయలు కొట్టి పాదయాత్ర జయప్రదం కావాలని దేవుణ్ణి వేడుకున్నారు. 2024 లో టిడిపి ప్రభుత్వం రావాలని అన్నారు. అప్పుడే ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయ్ అంకుశం, అంబటి రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం కావాలని వికలాంగులకు అన్నదానం



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అధ్వర్యంలో శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రంలో గల చైతన్య మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న సుమారు 100 మంది వికలాంగు విద్యార్థులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం చైతన్య ఆశ్రమ పాఠశాలకు అన్నదానానికి ఆర్థిక సహాయాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ రాంప్రసాద్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ తలపట్టునున్న కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు చైతన్య వికలాంగుల ఆశ్రమ పాఠశాల సిబ్బంది అలాగే విద్యార్థులు నారా లోకేష్ నిర్వహించనున్న పాదయాత్ర విజయవంతం కావాలని అభిలషించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ, విశాఖ టిడిపి పార్లమెంట్ బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కోరుపోలు అప్పారావు, కొత్తవలస మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కనకాల శివ, టిడిపి నాయకులు అర్జునరావు, గొంప దుర్గాప్రసాద్, పైడిరాజు, గొంప పోతురాజు, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి విరోతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన జూలకంటి

వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడివారిని నరసరావుపేట పట్టణంలోని జిబిఆర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ముటుకూరు గ్రామస్తులను శనివారం మాచర్ల టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పరామర్శిందారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు.

# సంపాదకీయం


పార్టీ పాటలు
https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

1936



వేటూరి సుందరరామ్మూర్తి జయంతి. సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత. 8 నంది అవార్డులు, ఒక జాతీయ పురస్కారం అందుకున్నారు.







## నిధుల దారి మళ్లింపు అభివృద్ధా ?

సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం సాధించాలని, స్థితిగతులలోనూ అవకాశాలలోనూ ఉన్న అంతరాలను తొలగించాలని, బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీల విద్యా, ఆర్థిక అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మన రాజ్యాంగ స్పష్టంగా చెబుతోంది. రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాల సాధన దిశగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రక్షణ చట్టాలు, సంక్షేమ, అభివృద్ధి పథకాలను రూపొందించుకుంటూ వచ్చాయి. అవి వారి జీవితాలకు రక్షణగా మారాయి. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన వర్గాల అవసరాలను చూడాల్సిన బాధ్యత నుంచి అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం తప్పుకుంటున్నట్టు భావించాలి. వారి సంక్షేమాన్ని గాలికి వదిలేసిందనే చెప్పాలి. రాష్ట్రంలో అమలవుతున్న 27 ఎస్సీ,ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దుచేసి వారి రక్షణ కవచనాన్ని తొలగించే కుట్ర చేస్తోంది. ఈ విషయాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే ఆ పథకాలు దుర్వినియోగమయ్యే అవకాశం అందువల్లే రద్దు చేస్తున్నట్టు సర్కారు సమర్థించుకుంటున్నది. తాము అమలు చేస్తున్న నవరత్నాల పథకాల్లో అత్యధిక లబ్ధిదారులు ఎస్సీ,ఎస్టీ లేనని కాబట్టి ఈ ప్రత్యేక పథకాల అవసరం లేదని వైసిపి సర్కారు వాదిస్తున్నది. గత మూడున్నర ఏళ్ల కాలంలో వారు అమలు చేస్తున్న ఏ పథకం చూసినా తాత్కాలిక అవసరాలను మాత్రమే తీరుస్తున్నాయి తప్ప, వారు సొంతంగా ఎదగడానికి ఉన్నత చదువులు చదువుకోవడానికో అవసరమైన ఆర్థిక సాయం మాత్రం అందించడం లేదు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్‌ని మాల, మాదిగ, రెల్లికుల కార్పోరేషన్లుగా వైసిపి ప్రభుత్వం విడగొట్టింది. కానీ వాటికి నిధులు మాత్రం కేటాయించలేదు. కులాల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేసే క్రమంలో కూడా ఈ కార్పొరేషన్‌లకు భాగస్వామ్యం కల్పించడం లేదు. వైసిపి తన పదవీకాలంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి ఆర్థిక సహాయం చేసిన దాఖలాలు లేవు. ఓసి, బీసీలు మాదిరిగానే ఎస్సీ, ఎస్టీలు బ్యాంకు నుంచి సాధారణ రుణాలనే తీసుకుంటుంటే, ఆ రుణాలే కార్పొరేషన్ ఇచ్చినట్టు ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం విచారకరం. గతంలో సంక్షేమ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేవారు. రాయితీపై వృత్తిదారులకు ఆయా పథకాల ద్వారా సామాగ్రి అందించేవారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా ఎస్సీ,ఎస్టీ యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నాలకు వైసీపీ సర్కార్ గండి కొడుతున్నది. స్వయం ఉపాధి పథకాలను నీరుగారుస్తున్నది. విదేశీ, విద్యా సహాయం ప్రస్తుతం పేద విద్యార్థులకు దక్కడం లేదు. రాజ్యాంగ స్ఫూర్తి నెరవేరాలంటే నవరత్నాలు తోడుగా గతం నుంచి అమలు చేస్తున్న పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను తీసుకొని రావాలి ఉన్న పథకాలను రద్దు చేయడమే జగన్ ప్రభుత్వం పనిగా పెట్టుకోంది.

## జగన్ పాలన అంతానికి లోకేష్ తొలి అడుగు




డా.ఎన్‌బి సుధాకర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

రాష్ట్రంలో కొనసాగుతున్న వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి దోపిడీ పాలనకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తొలి అడుగు మోపారు. ఆయన శుక్రవారం యువగళం పేరుతో ప్రారంభించిన సుదీర్ఘ పాదయాత్ర వైకాపా గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు, 400 రోజుల పాటు 4000 కిలోమీటర్లు సాగే ఈ పాదయాత్ర జగన్ పాలనకు చరమ గీతం పాడుతుంది. ఒక విధంగా చెప్పాలంటే లోకేష్ ప్రారంభించింది పాదయాత్ర అనడం కంటే పోరాట యాత్రగా చెప్పవచ్చు. యువనేత లోకేష్ దూర దృష్టితో ప్రారంభించిన పాదయాత్ర దేశంలో గొప్ప కీర్తిని గడుస్తుంది. అలాగే నరకాసురుని అంతం చేసిన చేసిన శ్రీకృష్ణుని లాగా జగన్ రెడ్డిని ఓడించిన ఖ్యాతి లోకేష్ కు దక్కుతుంది. కుప్పంలో యువగళం పాదయాత్రకు వచ్చిన ప్రజా స్పందన చూసి చిత్తూరు జిల్లాకు చెందిన మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కళత్తూరు నారాయణ స్వామి, ఆర్ కె రోజా నోర్లు మూతలు పడ్డాయి. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబును ఓడిస్తానని ప్రగల్భాలు పలికిన పెద్దిరెడ్డి ఇప్పుడు పుంగనూరులో తన ఓటమిని తలుచుకుని భయపడుతున్నారు. అవకాశం దొరికితే చంద్ర బాబును విమర్శించే నారాయణ స్వామి మాజీ కావడానికి సిద్ధమవుతున్నారు. లోకేష్ ను కారు కూతలు కూసే రోజాకు ఆయన సామర్థ్యం ఏమిటో తెలిసి వచ్చింది. శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జన సందోహం చూస్తే వచ్చే ఎన్నికల్లో వైకాపా పూర్తిగా తుడిచి పెట్టుకుని పోతుందని అందరికీ అర్థం అవుతున్నది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు చెప్పినట్టు వచ్చే ఎన్నికల్లో టిడిపికి 160 స్థానాలు వస్తాయన్న నమ్మకం పాదయాత్ర తొలి రోజే కలిగింది. ఇప్పుడ రాష్ట్రంలో వినిపిస్తున్న ఏకైక నినాదం " సైకో పోవాలి సైకిల్ రావాలి " అన్నది అందరికీ తెలిసిందే. టిడిపి జన బలానికి యువగళం తోడయ్యింది కాబట్టి జగన్ ఇంటికే అన్న ధీమా అందరిలో వ్యక్తం అవుతున్నది. జగన్ మాయ మాటలు చెప్పి, ఒక్క అవకాశం ఇమ్మని బ్రతినలాడి అధికారంలోకి వచ్చారు. పాదయాత్ర చేసిన సమయంలో అనేక హామీలిచ్చి రాష్ట్రంలో భూతల స్వర్గం సృష్టిస్తానని బ్రమలు సృష్టించారు. తన తండ్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డికి ప్రజల్లో ఉన్న మంచి పేరును తనకు అనుకూలంగా మార్చు కున్నారు. అధికారం రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దోపిడీకి తెర తీశారు. మాట తప్పి మడమ తిప్పి ప్రత్యేక హెూదాను విస్మరించారు. ప్రజలను మోసం చేసినట్టే కన్న తల్లి, తోడ పుట్టిన చెల్లిని ఇంటి నుంచి గెంటేశారు. తన బాబాయి వై ఎస్ వివేకానంద రెడ్డి హంతకులను కాపాడు తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుబడింది. నిరుద్యోగం రాజ్యమే. అవినీతి, అక్రమాలు, దోపిడీలకు అడ్డు లేకుండా పోతున్నది. ఈ నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర మార్పుకు ముందడుగుగా మారింది.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఈ పాదయాత్ర రాష్ట్ర గతిని మలుపు తిప్పబోతుంది. అశేష ప్రజల ఆశీర్వాదంతో కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల అండ దండలతో సమస్యలు సుడి గుండంలోని నుంచి రక్షిస్తుంది.

- కళా వెంకట్రావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు

# చంద్రబాబు దయాగుణం

- రోడ్డుప్రమాదంతో మంచంపట్టిన యువకుడు
- అప్పటి సీఎం చంద్రబాబు రూ.16లక్షల సాయంతో వైద్యం
- చంద్రబాబు సాయంతోనే నడవగలుగుతున్నానని లోకేష్‌కి థ్యాంక్స్ చెప్పిన తేజ



కుప్పం పాదయాత్రలో లోకేష్‌ని హత్తుకుని కన్నీళ్లు పెట్టుకున్న తేజ ఊరు మొరసన పల్లి. నాలుగేళ్ల క్రితం తేజ నవ్వుతూ తుళ్లే యువకెరటం. రోడ్డు ప్రమాదంతో మంచం పట్టాడు. తమ నియోజకవర్గ ఎమ్మెల్యే, అప్పటి సీఎం చంద్రబాబు అందించిన రూ.16లక్షల సీఎం సహాయనిధితో ఇదిగో ఇలా నడవగలుగుతున్నాడు. చంద్రబాబు చేసిన సాయంతోనే తాను కోలుకున్నానని, ఆయన తనయుడు లోకేష్‌కి కృతజ్ఞత తెలియజేసుకుంటానని యువగళం పాదయాత్రకి వచ్చాడు. అధైర్యపడొద్దు మేమున్నామంటూ లోకేష్ హత్తుకోవడంతో తేజ ఆనందభాష్పాలు రాల్చాడు. ఏమిచ్చి చంద్రబాబు రుణం తీర్చుకోగలనంటూ కన్నీటిపర్యంతమయ్యాడు.

తండ్రి చేసిన మేలుని మరవని తేజ తనయుడికి కృతజ్ఞత చెప్పేందుకు అతికష్టమ్మీద నడిచి రాగా, ఆత్మీయంగా పలకరించిన లోకేష్ ఓ సెల్ఫీ దిగారు.

# కక్షపూరితంగానే నీరు-చెట్టు బిల్లుల నిలిపివేత



లోకేష్ కు వినతి పత్రం అందజేసిన సాగునీటి వినియోగదారుల సంఘం నేతలు వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా నీరు చెట్టు బిల్లులు చెల్లించకుండా రైతులను వేధింపులకు గురిచేసిందని ఏపీ సాగునీటి వినియోగదారుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రెండవ రోజు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య సభ్యులు సంఘీభావం తెలిపారు. ఈ మేరకు నీరు చెట్టు చెల్లింపుల వివరాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. నీరు చెట్టు కార్యక్రమంలో అన్ని రకాల అనుమతులు అప్పటి జిల్లా కలెక్టర్ల నుంచి తీసుకొని పారదర్శకంగా రైతులు,నీటి సంఘాల ప్రతినిధులు ఉమ్మడి 13 జిల్లాల్లో 28,857 పనులు చేయడం జరిగిందని, దీనిలో బిల్లులు పూర్తిఅయ్యి సి.ఎఫ్.ఎం.ఎస్ లో టోకెన్ పడి రూ.1277 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉండగా 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా నీరు చెట్టు బిల్లులు నిలిపివేసి రైతులను వేధింపులకు గురిచేసిందని ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మండిపడ్డారు.

## సమస్యలు తీర్చండి : వన్యకుల క్షత్రియులు

తుంపి రోడ్డులో నిర్వహించిన వన్యకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్‌కు వారు సమస్యలు వివరించారు. మా కులానికి కుల వృత్తి లేదు. వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత రంగాల పై ఆధారపడి ఉన్నామని. వైసిపి ప్రభుత్వం మమ్మల్ని చిన్న చూపు చూస్తుంది. వ్యవసాయానికి ఎటువంటి సాయం అందడం లేదని. మాకు ఎటువంటి లబ్ది చేకూరడం లేదని. ఎంబిసిల్లో చేరిస్తే మాకు కొంత మేర లబ్ధి చేకూరుతుంది. రాజకీయంగా కూడా పెద్ద అవకాశాలు రావడం లేదు. ద్రవిడ యూనివర్సిటీలో స్థానికులకు అవకాశాలు కల్పించాలి.



## వన్యకుల క్షత్రియులకు పుట్టినిల్లు టిడిపి : లోకేష్

వైసిపి ప్రభుత్వం రిజర్వేషన్లు 34 శాతం నుండి 24 శాతం తగ్గించడం వలన 16,500 బీసీలు మంది పదవులు కోల్పోయారు. వన్యకుల క్షత్రియుల సమస్యల పట్ల నాకు అవగాహన ఉంది. అందుకే పార్టీలో సాధికార సమితి ఏర్పాటు చేశాం. బీసీల్లో ఉప కులాల వారీగా ఉన్న సమస్యలపై అధ్యయనం చేస్తున్నాం. ఒక్కో ఉప కులానికి ఒక్కో సమస్య ఉంది. వన్యకుల క్షత్రియులు రాజకీయంగాను, ఆర్థికంగానూ వెనుకబడి ఉన్నారు. పార్టీ లో వన్యకుల క్షత్రియులకు ప్రాధాన్యత ఇస్తాం. అధికారంలోకి వచ్చిన వెంటనే వన్యకుల క్షత్రియులకు కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలు ఏర్పాటు చేస్తాం. ద్రవిడ యూనివర్సిటీలో వన్యకుల క్షత్రియులకు ఉద్యోగాలు కల్పిస్తాం.

# ర్యాపిడో బ్యాక్ ఎండ్ సర్వీసెస్ ఉద్యోగులకు చంద్రబాబు అభినందనలు



ఎంపర్మెంట్ సెంటర్‌లో ట్రైనింగ్ పూర్తి చేసుకుని ర్యాపిడో ఆన్ బోర్డింగ్ సర్వీసెస్ లో ఉపాధి పొందిన యువతీ యువకులను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రెండు నెలల పాటు టీడీపీ ఎంపర్మెంట్ సెంటర్ లో ట్రైనింగ్ పొందిన, ఈ 30 మంది ర్యాపిడో బ్యాక్ ఎండ్ సర్వీసెస్ లో పని చెయ్యను న్నారు. ఈ మేరకు అపాయింట్మెంట్ పొందిన మొదటి బ్యాచ్‌ను పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు వేమూరి రవి, చప్పిడి రాజశేఖర్, డివి రావు, రాపిడో సంస్థ అడ్వైజర్ జి.రామారావు పాల్గొన్నారు.



యువ నాయకుడు నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్రకు సంఘీభావంగా నందివాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో నందివాడ ఎన్టీఆర్ విగ్రహం నుంచి జొన్నపాడు రేణుకపుటలాంబ అమ్మవారి దేవాలయం వరకు పాదయాత్రలో కదం తొక్కిన తెలుగుదేశం కుటుంబ సభ్యులు.

# జగన్‌ది డబుల్ ఐరన్ లెగ్

- లోకేశ్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- మంతెన సత్యనారాయణ రాజు



లోకేశ్ పాదయాత్రతో సీఎం జగన్ రెడ్డి సహా వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని శాసన మండలి సభ్యుడు మంతెన సత్యనారాయణ అన్నారు. అందుకే లోకేశ్ పాదయాత్రపై ప్రతి నిమిషం విషం చిమ్ముతున్నారు. మంత్రి రోజా పర్యాటక శాఖను గాలికొదిలి సొంత పర్యటనల్లో మునిగి తేలుతున్నారు. జబర్దస్త్ లో డాన్సులు, రాజకీయాల్లో బూతులు తప్ప రోజా ఇంకేం తెలుసు. తారక రత్న అస్వస్తతపై వైసీపీ నేతలు నీచ రాజకీయం చేస్తున్నారు.

తండ్రి శవాన్ని పక్కనపెట్టుకుని సంతకాలు సేకరించిన వారికి, సొంతబాబాయిని దారుణంగా చంపినవారికి శవ రాజకీయాలు కొత్తేం కాదు. జగన్ రెడ్డి లెగ్ డబుల్ ఐరన్ లెగ్. తన పాదయాత్రలో వైసీపీ కార్యకర్తల్ని బలితీసుకున్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తన చేతకాని పాలనతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. జగన్ రెడ్డి అమ్ముతున్న కల్తీ మద్యం త్రాగి మూడున్నరేళ్లలో వందలాదిమంది చనిపోయారు. కోవిడ్ టైంలో ఆక్సిజన్ అందక వేలాది మంది చనిపోయారు. రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై ప్రమాదాలు జరిగి రోజు ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. వీటన్నింటికి కారణం జగన్ రెడ్డి కాదా? లోకేశ్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

మీరు ఎన్ని కుట్రలు చేసినా పాదయాత్రను అడ్డుకోలేరు. టీడీపీ గెలుపును ఆపలేరు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వైసీపీ నేతలు ఇతర దేశాలకు పారిపోక తప్పదు. అందుకే పాదయాత్ర పూర్తయ్యే లోపు వైసీపీ నేతలు వీసా ప్రక్రియ పూర్తి చేసుకోండి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఇంటెలిజెన్స్ బ్యూరో, రిసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్‌కు చెందిన రహస్య పత్రాల్లో కొన్ని భాగాలను బహిర్గతం చేయాలని కొలీజియం తీర్మానించడం ఆందోళనకరం.

-కిరణ్ రిజిజు, కేంద్ర న్యాయ శాఖ మంత్రి



## ఏపీ అప్పీలుకు సుప్రీంకోర్టు నిరాకరణ

అహోబిలం ఆలయానికి సంబంధించి హైకోర్టు ఆదేశాలపై ఏపీ ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను స్వీకరించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అహోబిలం మఠం మఠాధిపతి మాత్రమే అహోబిలం ఆలయ పరిపాలనకు బాధ్యత వహించగలరని, రాష్ట్ర మతపరమైన ధర్మాదాయ చట్టం ప్రకారం నియమించబడిన కార్యనిర్వాహక అధికారి కాదని రాష్ట్ర హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సవాలుచేసింది. అహోబిలం మఠానికి చెందిన మఠాధిపతి మాత్రమే బాధ్యతలు నిర్వర్తించగలరని, రాష్ట్ర మతపరమైన ధర్మాదాయ చట్టం ప్రకారం నియమించిన కార్యనిర్వాహక అధికారి కాదని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను స్వీకరించేందుకు గురువారం సుప్రీంకోర్టు నిరాకరించింది.

## యూపి స్థానిక ఎన్నికలపై సుప్రీం కోర్టుకు మేయర్లు



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కేసులో జోక్యం చేసుకోవడానికి ఉత్తరప్రదేశ్‌కు చెందిన 14 మంది మేయర్ల బృందాన్ని సుప్రీంకోర్టు అనుమతించింది. ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌కు అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై జనవరి 4న కోర్టు స్టే విధించింది.

## భారత్ మద్దతు కోరిన బంగ్లాదేశ్ కొండ తెగలు

చిట్టగాంగ్ హిల్ ట్రాక్ట్స్‌లో సాయుధ స్వదేశీ సమూహంతో కాల్పుల విరమణ ప్రకటించడానికి తన బంగ్లాదేశ్ కౌంటర్‌ను ప్రోత్సహించాలని జో రీయూనిఫికేషన్ ఆర్గనైజేషన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరింది. భారతదేశం, బంగ్లాదేశ్, మయన్మార్‌లో నివసిస్తున్న చిన్-కుకి-మిజో కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక సంస్థ బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ హిల్ ట్రాక్ట్‌లలో (సీహెచ్‌టీ) నివసించే జాతి మైనారిటీల "నిర్మూలన విధానాన్ని" అంతం చేయడంలో నరేంద్ర మోదీ సహాయాన్ని కోరింది.

## భారత్‌పే అష్నీర్ గ్రోవర్‌కు రూ.1.69 కోట్లు చెల్లింపు

ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ భారత్ పే సహ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ అష్నీర్ గ్రోవర్‌కు 2022 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.69 కోట్లు చెల్లించగా, కంపెనీలో మాజీ కంట్రోల్స్ హెడ్‌గా ఉన్న  భార్య ఆయన మాధురీ జైన్ గ్రోవర్ రూ. 63 లక్షలు తీసుకున్నారు. ప్రస్తుతం కంపెనీ అష్నీర్‌తో న్యాయపోరాటంలో ఉంది. రూ. 88.6 కోట్ల విలువైన కంపెనీ నిధులను స్వాహా చేసినందుకు ఆయన, ఆయన కుటుంబంపై దావా వేసింది.

# సరిహద్దు వెంబడి సవాళ్లకు సై లెఫ్టినెంట్ జనరల్ వెల్లడి




సరిహద్దు వెంబడి జరిగే కార్యకలాపాలను భారత్ నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని ఈస్టర్న్ కమాండ్ జీఓసి-ఇన్-సి లెఫ్టినెంట్ జనరల్ ఆర్‌పి కలిత తెలిపారు. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లోని తూర్పు వెంబడి భారతదేశం-చైనా సరిహద్దులో పరిస్థితి స్థిరంగా ఉందని, అయితే సరిహద్దుల వర్ణన లేనందున అనూహ్యంగా ఉందని కలిత తెలిపారు. తూర్పు కమాండ్ అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం సెక్టార్లలో లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్‌ఏసీ) ని చూసుకుంటుంది. "ఘర్షణకు దారితీసే ఎల్ఏసీ గురించి భిన్నమైన అవగాహనలు ఉన్నాయి. అయితే, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రెండింటిలో పరిస్థితి ఇప్పుడు స్థిరంగా ఉందని చెప్పారు. "భారతదేశం సరిహద్దు వెంబడి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఏవైనా ఉద్భవిస్తున్న సవాళ్లను అధిగమించడానికి సిద్ధంగా ఉన్నా" మని ఆయన చెప్పారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2022 బడ్జెట్ ప్రసంగంలో ఆమె వైబ్రంట్ విలేజెస్ ప్రోగ్రామ్‌ను ప్రస్తావిస్తూ, డోకలామ్ తర్వాత, చైనా సరిహద్దు వెంబడి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ప్రారంభించిందని, భారతదేశం కూడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. 2017లో డోక్లామ్ పీఠభూమిలో రహదారిని నిర్మించాలని చైనా చేసిన ప్రయత్నం భారత్-చైనా మధ్య గణనీయమైన ప్రతిష్టంభనకు దారితీసింది. రెండు పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది. బడ్జెట్ ప్రసంగంలో వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్ సరిహద్దు వెంబడి నిర్మిస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కహెూ, ఇతర ప్రదేశాలను ప్రస్తావిస్తూ, తాము 130 గ్రామాలను గుర్తించామని, ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు.

## కూలిన మూడు విమానాలు: పైలెట్ మృతి, రాజ్‌నాథ్ పర్యవేక్షణ



రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో ఒక విమానం కూలిపోగా, మధ్యప్రదేశ్‌లోని మొరెనా సమీపంలో సుఖోయ్-30, మిరాజ్ 2000 కూలిపోయాయి. రాజస్థాన్‌లో కూలిపోయిన విమానం పైలట్ జాడ తెలియలేదు, మధ్యప్రదేశ్‌లోని మొరెనాలో కూలిపోయిన మిరాజ్ 2000 పైలట్ మరణించాడు. ప్రమాదానికి గురైన సుఖోయ్-30 విమానంలోని ఇద్దరు పైలట్లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లోని నాగ్లా బిడాలో శనివారం ఓ విమానం కూలిపోయింది. జిల్లా కలెక్టర్ అలోక్ రంజన్ మాట్లాడుతూ పోలీసులు, అధికార యంత్రాంగం ఘటనాస్థలికి చేరుకుంది. ప్రమాదం చాలా తీవ్రంగా ఉందని, పైలట్ గురించి ఇంకా ఎటువంటి సమాచారం లేదని ఒక అధికారి తెలిపారు. సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమని అనుమానిస్తున్నారు. ఇంతలో, మధ్యప్రదేశ్‌లోని మొరెనా సమీపంలో సుఖోయ్-30, మిరాజ్ 2000 విమానం కూలిపోయింది. సుఖోయ్-30 పైలట్లు సమయానికి విమానాన్ని ఎజెక్ట్ చేశారని, ఆచూకీ లభించిందని పోలీసు సూపరింటెండెంట్ అశుతోష్ బగ్రీ తెలిపారు. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇది గాలిలో ఢీకొన్నదా కాదా అనేది విచారణ కోర్టు నిర్ధారిస్తుంది అని రక్షణ వర్గాలు తెలిపాయి. సుఖోయ్-30కి ఇద్దరు పైలట్‌లు ఉండగా ప్రమాదం జరిగినప్పుడు మిరాజ్ 2000లో ఒక పైలట్ ఉన్నారు. ఇద్దరు పైలట్లు సురక్షితంగా ఉన్నారని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి, మూడవ వ్యక్తి మరణించాడని వర్గాలు జోడించాయి.

## బీహార్‌లో పేలుడు పదార్థాలు స్వాధీనం

బిహార్‌లోని ఔరంగాబాద్‌లో సీఆర పీఎఫ్, పోలీసులు భారీ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. బీహార్‌లోని ఔరంగాబాద్‌లో సీఆర్ పీఎఫ్, పోలీసులు 162 ఇంప్రూవైజ్డ్ పేలుడు పరికరాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు.  ఔరంగాబాద్‌లోని లదుయియా పహాడ్‌లో మావోయిస్టుల దాక్కున్న ప్రాంతాల్లో తొలుత 13 ఐఈడీలను గుర్తించారు.



సెర్చ్ ఆపరేషన్ సమయంలో, భద్రతా దళాలు ఒక గుహకు చేరుకున్నాయి. ఒక్కొక్కటి కిలోగ్రాము బరువున్న 149 పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఔరంగాబాద్‌లోని అటవీ ప్రాంతంలో భారీ ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్న కొద్ది రోజుల తర్వాత ఈ ఆయుధాల రవాణా జరిగింది. స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, పేలుడు పదార్థాలు బహుశా మావోయిస్టులకు చెందినవి కావచ్చునని భావిస్తున్నారు.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/

నన్ను ఉగ్రవాదులతో హత్య చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఓ ఉగ్ర సంస్థకు భారీగా నగదు ఇచ్చారు. ఈ కుట్ర వెనుక అసిఫ్ ఆలీ జర్గారీ పాత్ర ఉంది.

- ఇమ్రాన్ ఖాన్, పాక్ మాజీ ప్రధాని



# తమిళులకు రాజకీయ స్వయంప్రతిపత్తి



కొలంబో : దేశంలోని మైనారిటీ తమిళులకు రాజకీయ స్వయంప్రతిపత్తి కల్పించేందుకు భారతదేశ మద్దతుతో కూడిన 13వ రాజ్యాంగ సవరణను పూర్తిగా అమలు చేయాల్సిన అవసరాన్ని శ్రీలంక (ఎస్ఎల్) అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే నొక్కి చెప్పారు. శుక్రవారం జరిగిన అఖిలపక్ష సమావేశాన్ని ఉద్దేశించి విక్రమసింఘే మాట్లాడుతూ, ఎవరైనా 13ఎ పూర్తి అమలును వ్యతిరేకిస్తే, చట్టాన్ని రద్దు చేయడానికి పార్లమెంటు చర్యలు తీసుకోవాలని కూడా అన్నారు. 1987 నాటి ఇండో-శ్రీలంక ఒప్పందం తర్వాత తీసుకొచ్చిన 13వ రాజ్యాంగ సవరణను అమలు చేయాలని భారత్ శ్రీలంకపై ఒత్తిడి తెస్తోంది. ఈ చట్టం శ్రీలంకలోని తమిళ సమాజానికి అధికార వికేంద్రీకరణను అందిస్తుంది.

కొలంబోలో తమిళుల వివక్షకు ముగింపు పలకడానికి విఫలమైన చర్చల చరిత్ర ఉంది. 13ఏ శ్రీలంకలోని తమిళ సమాజానికి అధికార పంపిణీని అందిస్తుంది. దేశాన్ని అతలాకుతలం చేసిన ఆర్థిక సంక్షోభం, రాజకీయ సంక్షోభాల మధ్య గతేడాది అధ్యక్షుడిగా విక్రమసింఘే బాధ్యతలు స్వీకరించారు. దేశాధినేతగా ప్రస్తుతం ఉన్న చట్టాలను అమలు చేయడం తన కర్తవ్యమని అన్నారు. 13ఏని పూర్తిస్థాయిలో అమలు చేయాలనే భారతదేశ కోరికను నొక్కిచెప్పిన భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పర్యటన నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటైంది. 1987లో శ్రీలంక జాతి వివాదంలో భారతదేశం ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం వల్ల 13ఏ శ్రీలంక రాజ్యాంగంలో భాగమైంది. అప్పటి భారత ప్రధాని రాజీవ్ గాంధీ, లంక అధ్యక్షుడు జయవర్ధనే సంతకం చేసిన ఇండో-లంక ఒప్పందంలో ప్రొవిన్షియల్ కౌన్సిల్ వ్యవస్థ భాగమైంది.

## కష్టాల నుంచి గట్టెక్కుతాం: పాక్ ఆశాభావం



ఇస్లామాబాద్: ప్రపంచ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) సాయంతో త్వరలోనే తాము గట్టెక్కుతామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తంచేశారు. నగదు కొరతతో ఉన్న దేశానికి అవసరమైన విదేశీ రుణాలను అన్‌లాక్ చేయడానికి ఐఎంఎఫ్‌తో ముందస్తు ఒప్పందం కోసం పాకిస్థాన్ ఎదురుచూస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థ కేవలం 3.7 బిలియన్ డాలర్ల విదేశీ నిల్వలతో ముడిపడి ఉన్న నేపథ్యంలో షరీఫ్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. దాదాపు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫండింగ్ ప్రోగ్రాం తొమ్మిదో త్రైమాసిక సమీక్షపై చర్చల కోసం జనవరి 31న తన స్టాఫ్ మిషన్‌ను పాకిస్థాన్‌కు పంపాలని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) గురువారం ప్రకటించింది. సమీక్ష విజయవంతంగా పూర్తయితే దేశానికి 1.2 బిలియన్ డాలర్ల విడుదల అవుతుంది.

## 15వ బ్రిక్స్‌కు దక్షిణాఫ్రికా ఆతిథ్యం

అస్మారా: దక్షిణాఫ్రికాలోని డర్బన్ ఈ ఏడాది ఆగస్టులో 15వ బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. 2006లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సందర్భంగా బ్రెజిల్, రష్యా, భారత్, చైనాల విదేశాంగ మంత్రులు తొలిసారిగా సమావేశమైనప్పుడు బ్రిక్ బృందం ఒక్కటైంది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ ఎరిట్రియాలోని మసావాలో తన ఎరిట్రియన్ కౌంటర్ ఒస్మాన్ సలేహ్‌తో కొత్త సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ప్రకటన చేశారు.

# తూర్పులో పోరాటం తీవ్రతరం

## మరిన్ని ఆయుధాల కోసం ఉక్రెయిన్ ఎదురుచూపులు



క్రైవ్: తూర్పు ప్రాంతంపై రష్యా దృష్టిపెట్టడంతో ఉక్రెయిన్ దళాలు భీకరపోరు సాగిస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ క్రైవ్‌పై పట్టుసాధించాలనే పట్టుదలతో ఉన్న రష్యా తూర్పుప్రాంతంలో క్షిపణుల దాడుల్ని ఉధృతం చేసింది. ఆయుధాల కొరత కారణంగా ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరవుతోంది. పశ్చిమ మిత్రదేశాల నుంచి ట్యాంకులను పంపిణీ చేయడానికి ముందు తూర్పు,ఈశాన్య ప్రాంతాల్లో రష్యన్ దళాలతో ఉక్రెయిన్ శుక్రవారం పోరాడింది. ఆక్రమణదారులను తిప్పికొట్టడానికి మరిన్ని ఆయుధాలు అవసరమని ఈ పోరాటం చూపించిందని పేర్కొంది. క్షిపణి, డ్రోన్ దాడుల్లో కనీసం 11 మంది మరణించిన ఒక రోజు తర్వాత భీకర యుద్ధాలు జరుగుతున్నాయని క్రైవ్ కావడంతో క్రైవ్ మరిన్ని ఆయుధాలను కోరుకుంటోంది. రష్యా బలగాలను వెనక్కి నెట్టడంలో సహాయపడటానికి ఉక్రెయిన్ డజన్ల కొద్దీ ఆధునిక ట్యాంకులను పంపుతామని జర్మనీ, అమెరికా చెబుతున్నాయి. పోలాండ్ ఇప్పటికే ప్రతిజ్ఞ చేసిన 14 జర్మన్ నిర్మిత రెండు లియోపార్డ్ ట్యాంకులకు అదనంగా 60 ట్యాంకులను వాగ్దానం చేయడం ద్వారా శుక్రవారం ఉక్రెయిన్‌కు మరింత ప్రోత్సాహాన్నిచ్చింది.

## ఆక్లాండ్‌లో వరదలు: రాకపోకలు బంద్



ఆక్లాండ్: దేశంలోని అతిపెద్ద నగరమైన ఆక్లాండ్‌లో కుండపోత వర్షం కారణంగా వరదలు సంభవించడంతో న్యూజిలాండ్ అధికారులు శుక్రవారం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఆకస్మిక వరదలు ప్రమాదకర డ్రైవింగ్ పరిస్థితులకు కారణమయ్యాయి మరియు నగరంలోని విమానాశ్రయాన్ని మూసివేయవలసి వచ్చింది. అన్ని విమానాలు శనివారం మధ్యాహ్నం వరకు రద్దు చేశారు. అధికారులు తెలిపారు. గాయకుడు ఎల్టన్ జాన్ వీడ్కోలు దేశ పర్యటనలో భాగమైన సంగీత కచేరీ కూడా రద్దు చేయవలసి వచ్చింది. మెట్‌సర్వీస్, జాతీయ వాతావరణ అథారిటీ, శుక్రవారం రోజంతా 250 మిల్లీమీటర్లు (10 అంగుళాలు) వరకు వర్షం కురిసిందని, రాత్రి నుంచి శనివారం వరకు ఎక్కువ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. రోడ్లు జలమయమయ్యాయి, ట్రాఫిక్‌కు పెద్ద అంతరాయం ఏర్పడింది. న్యూజిలాండ్‌లో అతిపెద్దదైన నగరంలోని విమానాశ్రయంలోని అనేక టెర్మినల్స్ చీలమండల లోతులో నీటితో నిండిపోయాయి. శుక్రవారం సాయంత్రం, రవాణా అధికారులు నగరం గుండా వెళ్లే స్టేట్ హైవే 1లోని భాగాలను మూసివేశారు.

## థాయ్ పాలకపార్టీ పీఎం అభ్యర్థి ప్రవిత్ వాంగ్సువాన్



బ్యాంకాక్: థాయ్‌లాండ్‌లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన మంత్రిగా ఉప ప్రధాని ప్రవిత్ వాంగ్సువాన్‌ను అధికార పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్నారు. సైన్యం మద్దతు గల పలాంగ్ ప్రచారత్ పార్టీ (పీపీఆర్‌పీ) 77 ఏళ్ల మాజీ ఆర్మీ చీఫ్‌కి అనధికారిక ప్రచారం ఊపందుకోవడంతో ఆమోదం తెలిపింది. అయినప్పటికీ పోలింగ్ తేదీ ఇంకా ప్రకటించలేదు.

## సుప్రీంకోర్టు తీర్పుతో నేపాల్ హోం మంత్రి రాజీనామా?



ఖాట్మండు: ప్రభుత్వం ఏర్పాటుచేసి నెలగాకముందే నేపాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. హోం మంత్రి రబి లామిచానే నేపాల్ పౌరుడు కారని సుప్రీంకోర్టు శుక్రవారం ప్రకటించడంతో రాజీనామాచేయక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. గత నవంబర్‌లో జరిగిన ఎన్నికల అనంతరం రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ కింగ్‌మేకర్‌గా అవతరించిన మిస్టర్ లామిచానే ఈ తీర్పుతో పార్లమెంటు స్థానాన్ని కోల్పోవాల్సి ఉంటుందని భావిస్తున్నారు.

## 26 రోజుల్లో ఇరాన్‌లో 55 మంది ఉరి



పారిస్: ఇరాన్ ఈ సంవత్సరం ఇప్పటివరకు 50 మందికి పైగా ఉరితీసిందని మానవ హక్కుల సంఘం తెలిపింది.

ఈ ఏడాది మొదటి 26 రోజులకే కనీసం 55 మరణశిక్షలను నిర్ధారించినట్లు నార్వేకు చెందిన ఇరాన్ మానవ హక్కుల సంస్థ తెలిపింది. ఇరాన్ అధికారులు 2023లో 55 మందికి మరణశిక్ష విధించారని నార్వేకు చెందిన ఇరాన్ హ్యూమన్ రైట్స్ (ఐహెచ్ఆర్) శుక్రవారం తెలిపింది. మరణ శిక్షల పేరుతో నిరసనకారుల్లో భయాన్ని సృష్టించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది.


# పర్యాటకం.. సంస్కృతి

చైతన్యరథం
https://www.telugudesam.org/

టూర్లకు వెళ్లేవారు మీ వస్తువులను స్మార్ట్‌గా ప్యాక్ చేస్తే, ప్రయాణం హాయిగా ఉంటుంది. లగేజీ ప్యాకింగ్ గందరగోళంగా ఉంటే ప్రయాణం క్లిష్టంగానే అవుతుంది. బడ్జెట్ కూడా ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు.



# అహో అమరావతి



వేల సంవత్సరాల చరిత్ర కలిగిన అమరావతి బౌద్ధ, జైన మతాలకు గుంటూరు ప్రసిద్ధి. ఇక్కడి అమరావతిలోని అమరేశ్వరాలయం ప్రపంచ ప్రఖ్యాతగాంచింది. ధ్యాన బుద్ధ భట్టిప్రోలు మహాస్థూపం, అమరావతి మ్యూజియం, నాగార్జున కొండ, ఎత్తిపోతల జలపాతం, గుత్తికొండ గుహలు, మానస సరోవర్ పార్క్, సూర్యలంక బీచ్ పర్యాటక ప్రాంతాలుగా పేరుపొందాయి.

**అమరేశ్వరాలయం:** అమరావతిలోని అమరేశ్వరాలయం కృష్ణానదీ తీరంలోని తప్పక చూడదగ్గ దేవాలయం. పంచారామాల్లో మొదటిదిగా గుర్తించబడిన ఈ ఆలయాన్ని క్రీ.శ. 10వ శతాబ్దంలో రెండో అమ్మరాజుగానీ, లేక చాళుక్య మొదటి భీముడు గాని నిర్మించాడని చరిత్రకారుల సమాచారం. ఈ ఆలయంలో రెండు అంతస్థుల ఎత్తు గల పాలరాతి శివలింగం లింగం ఉంది.

**ఉండవల్లి గుహలు:** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలో ఈ గుహలు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలోనే అత్యంత చారిత్రాత్మకమైన ఈ గుహలు క్రీ.శ. 2, 3 శతాబ్దంలో విష్ణుకుండిన రాజు గోవిందరాజవర్మ బౌద్ధ బిక్షువుల కోసం ఈ గుహలను నిర్మించారని చెబుతుంటారు. కొండను తొలచి నాలుగు అంతస్తులుగా గుహలు చెక్కారు. ఇందులో పలు ఆలయాలు కూడా ఉన్నాయి. ఉండవల్లి నుంచి మంగళగిరిలోని పానకాల లక్ష్మీనృసింహస్వామి కొండవరకు తొమ్మిది కిలోమీటర్ల సొరంగ మార్గం ఉందని చరిత్రకారుల సమాచారం.

**నాగార్జున కొండ:** నాగార్జున సాగర్‌లో ఉన్న ఈ కొండపై ఉన్న మ్యూజియంలో బౌద్ధులకు చెందిన వస్తువులున్నాయి. ఇక్కడి శిల్ప కళ శాతవాహనులు, ఇక్ష్వాకుల రాజవైభవానికి నిదర్శనం. మూడు, నాలుగు శతాబ్దాల నాటి శిల్ప కళను కూడా ఇక్కడ చూడొచ్చు, ఇక్కడి బుద్ధుడి విగ్రహం ఆకట్టుకుంటుంది. ఇక్కడికి వెళ్లాలంటే నాగార్జున సాగర్ నుంచి బోటులో వెళ్లాలి.

**అమరావతి మ్యూజియం:** కృష్ణా నది సమీపంలో ఉన్న ఈ ఆర్కియోలాజికాల్ మ్యూజియంలో అమరావతి చరిత్ర, దాని సంస్కృతి, అప్పటి సాంప్రదాయాలు తెలియజేసే వస్తువులు ఇక్కడ ఉన్నాయి. సుమారు 3వ శతాబ్దంలో విలసిల్లిన బౌద్ధ మత శిల్పాలు సైతం ఈ మ్యూజియంలో ఉన్నాయి.



కళలు



## సాంప్రదాయ నృత్యం

### కూచిపూడి

తెలుగువారి అతిప్రాచీన సాంప్రదాయ నృత్యరూపం కూచిపూడి. ఆంధ్రప్రదేశ్‌లోని కూచిపూడి భాగవత కళాకారులచే ప్రసిద్ధి పొందింది కాబట్టి ఈ నృత్యానికి కూచిపూడి నాట్యం అని పేరు వచ్చింది. ఈ నాట్యానికి సిద్ధేంద్రయోగి పితామహులు. వీరు రచించి రూపొందించిన భామాకలాపం బాగా ప్రాచుర్యం పొందింది. ఇది సంగీత పరమైన నాటకకళ. దీనిలో అభినయం, భావప్రకటనకు ప్రాధాన్యం ఉంటుంది. గొల్లకలాపం, యక్షగాన నృత్యనాటికలు, జయదేవుని గీతాలు క్షేత్రయ్య పదాలు, ఉషాపరిణయం, వంటివి కూచిపూడికి చెందిన ప్రసిద్ధ నాట్య విశేషాలు. ఈనాట్యంలో ప్రసిద్ధి చెందిన వారెందరో ఉన్నారు. వేదాంతం సత్యనారాయణ, లక్ష్మీనారాయణ శాస్త్రి, వెంపటి చినసత్యం, రాధా రాజారెడ్డి, శోభానాయుడు, యామినీ క్రిష్ణమూర్తి లాంటి వారెందరో ఉన్నారు



# కలంకారికి ప్రాణం పోస్తున్నారు

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో మారుమూల పల్లె మాధవమాల గ్రామం. ఇక్కడ చేతివృత్తులతో బ్రతికే కుటుంబాలే ఎక్కువ. ఇక్కడి మహిళలు కలంకారికి ప్రాణం పోస్తున్నారు. మగువలు మగవారితో సమానమే అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. పురుషులకు సమానంగా సంపాదిస్తూ, తోటి మహిళామణులకి ఆదర్శంగా నిలుస్తున్నారు. చేతివృత్తుల నైపుణ్యాభివృద్ధి సంస్థ, రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ గ్రామంలో కలంకారీ వృత్తిపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు శ్రీకాళహస్తికి చెందిన కలంకారి వస్త్ర వ్యాపారి సహకారం అందించారు. నైపుణ్యం ప్రదర్శించిన 20 మందికి పైగా మహిళలు ప్రస్తుతం కలంకారిపై ఆధారపడి జీనోపాధి పొందుతున్నారు. అంతేకాకుండా ఆర్థికంగా రోజురోజుకి అభివృద్ధి సాధిస్తున్నారు. వీరేకాకుండా తమ గ్రామం చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని మహిళలకు కలంకారి కళపై శిక్షణ ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం

జపాన్‌లోని సినీ ప్రియులు మాకు మళ్లీ మునపటి రోజుల్ని గుర్తు చేశారు. మేము తిరిగి ఆ ఆనందాన్ని పొందేలా చేశారు. లవ్ యూ జపాన్, థ్యాంక్యూ"

- రాజమౌళి





1

ఎండీబీ సంస్థ టాప్ 10 ఇండియన్ మూవీస్ లిస్ట్‌ను ప్రకటించింది. 8.8 స్టార్ రేటింగ్‌తో 'జై భీమ్' తొలి స్థానంలో నిలిచింది.



### స్టార్ హీరోలతో జతకట్టనున్న అనూ ఇమ్మానుయేల్..!

ఇప్పటి వరకు చాలా సినిమాల్లో నటించినా, అనుకున్న స్థాయిలో ఆ చిత్రాలు విజయాన్ని సాధించలేకపోయాయి. కానీ తాజాగా విడుదలైన 'ఊర్వశివో రాక్షసివో' సినిమాతో అనూ ఇమ్మానుయేల్ తన నటనతో మంచి మార్కులే సంపాదించుకుంది. ఆ సినిమా సక్సెస్ తర్వాత ఇప్పుడు కొన్ని పెద్ద ప్రొడక్షన్ హౌసల నుంచి ఆమెకు తెగ కాల్స్ వస్తున్నాయట. ఇప్పటికే అనూ కార్తీ హీరోగా ఒక సినిమాకి సంతకం చేసింది. ఇక తాజాగా సూపర్ స్టార్ మహేష్‌బాబు, యంగ్ టైగర్ ఎన్టీఆర్‌ల సినిమాల కోసం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. SSMB28లో రెండవ హీరోయిన్‌గా మారే అవకాశం ఉందని సమాచారం.



### విషమంగా తారకరత్న ఆరోగ్యం: హెల్త్ బులెటిన్‌ను విడుదల

సినీనటుడు, టీడీపీ నాయకుడు నందమూరి తారకరత్న ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న తారకరత్న ఆరోగ్య పరిస్థితి పై ఆస్పత్రి వైద్యులు మధ్యాహ్నం హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశారు. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో తారకరత్నకు చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తారకరత్నకు ఎక్మో ద్వారా కృత్రిమ శ్వాస అందిస్తున్నామని వివరించారు. గుండె నాళాల్లోకి రక్తప్రసరణ కావడం లేదని. బెలూన్ యాంజియోప్లాస్టీ ద్వారా రక్తాన్ని పంపింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## క్రీడలు

భారత్, న్యూజిలాండ్ 2వ టీ20 మ్యాచ్ జనవరి 29న జరగనుంది.



### అదనపు పరుగులు ఇవ్వడం వల్లే ఓటమి పాలయ్యాం : హార్దిక్

హార్దిక్ పాండ్య నాయకత్వంలోని టీమ్‌ఇండియాకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. రాంచీ వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత్‌పై న్యూజిలాండ్ 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. కెప్టెన్ హార్దిక్ కూడా ఇదే విషయంపై ఆందోళన వ్యక్తం చేశాడు. రాంచీ మైదానం బౌలింగ్‌కు కాస్త అనుకూలంగా ఉన్నప్పటికీ.. తొలుత కివీస్‌కు ఎక్కువగా పరుగులు ఇవ్వడంతోనే లక్ష్య ఛేదనలో టీమ్‌ఇండియాకి కష్టంగా మారిందని పేర్కొన్నాడు.

**నేటి మ్యాచ్‌లు**

ఇండియా x న్యూజిలాండ్
(సా.7.00 నుంచి)

# అండర్-19 ప్రపంచకప్ ఫైనల్ ఇంగ్లాండ్‌తో భారత్ టైటిల్ పోరు

మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో భారత్ టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచింది. శుక్రవారం సెమీస్‌లో 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. మొదట బ్యాటింగ్ చేసిన కివీస్‌ను యువ భారత్ 107/9కు పరిమితం చేసింది. బౌలర్ల ధాటికి నిలవలేకపోయిన పోయిన న్యూజిలాండ్ క్రమం తప్పకుండా వికెట్లు చేజార్చుకుంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' పార్శవి చోప్రా (3/20) ప్రత్యర్థిని కట్టడి చేయడంలో కీలకపాత్ర పోషించింది. ఆమెతో పాటు మన్నత్, తితాస్, షెఫాలీ, అర్చన తలో వికెట్ పడగొట్టారు. జార్జియా (35), ఇసాబెలా (26) పోరాడకపోతే కివీస్ ఆమాత్రం స్కోరు కూడా చేసేది కాదు. లక్ష్యాన్ని భారత్ 14.2 ఓవర్లలో 2 వికెట్లే కోల్పోయి అలవోకగా ఛేదించింది. ఫామ్‌లో ఉన్న శ్వేత సెహ్రావత్ (61 నాటౌట్‌;45 బంతుల్లో 10x4) మరోసారి అదరగొట్టింది. కెప్టెన్ షెఫాలీ వర్మ (10), సౌమ్య తివారి (22) వెనుదిరిగినా శ్వేత ఆఖరి వరకు నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చింది. మరో సెమీస్‌లో ఇంగ్లాండ్ 3 పరుగుల స్వల్ప తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి భారత్‌తో టైటిల్ పోరుకు సిద్ధమైంది. మొదట ఇంగ్లాండ్ 19.5 ఓవర్లలో 99 పరుగులకే ఆలౌట్ కాగా.. ఛేదనలో ఆసీస్ 18.4 ఓవర్లలో 96 పరుగులకే కుప్పకూలింది. ఆదివారం ఫైనల్ జరుగుతుంది.



చైతన్యరథం

## యువగళం 2వ రోజు పాదయాత్ర చిత్రాలు






























చైతన్యరథం

# యువగళం పాదయాత్రలో ప్రజావాణి

https://www.telugudesam.org/



**చంటిబిడ్డతో లోకేష్ కలిసిన దంపతులు**

కుప్పం మండలం వడ్డిపల్లి గ్రామానికి చెందిన మద్దేటి రిషికేష్, అశ్వని దంపతులకు యువనేత అంటే వల్లమాలిన అభిమానం. ఆయనను ఎలాగైనా కలవాలని లోకేష్ బసచేసే పిఇఎస్ మెడికల్ కళాశాల ప్రాంగణానికి 3నెలల చంటిబిడ్డతో చేరుకున్నారు. విషయం తెలుసుకున్న లోకేష్ వారి వద్దకు వద్దకు వచ్చి చంటిబిడ్డను ముద్దాడారు. తమబిడ్డకు పేరు పెట్టాలని తల్లిదండ్రులు కోరడంతో సాన్విత అని నామకరణం చేశారు. దీంతో ఆ తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.



**చంద్రబాబుపై కోపం బిసిలపై చూపిస్తారా?**

నిలచిపోయిన కురుబ, వాల్మీకి కమ్యూనిటీ హాళ్లను పరిశీలించిన లోకేష్ కుప్పం శివారు పీఈస్ మెడికల్ కాలేజీ సమీపంలో నిలచిపోయిన వాల్మీకి, కురుబ కమ్యూనిటీ హాళ్లను టిడిపి యువనేత నారా లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కురుబ, వాల్మీకి నేతలతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కురుబ, వాల్మీకి నేతలు మాట్లాడుతూ టిడిపి హయాంలో 10 కోట్లతో నిర్మించ తలపెట్టిన వాల్మీకి, కురుబ కమ్యూనిటీ హాల్స్ ని వైసిపి ప్రభుత్వం కక్ష పూరితంగా నిలిపివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలాన్ని వైసిపి నేతలు కబ్జా చేశారని తెలిపారు. నిలచిపోయిన కమ్యూనిటీ హాల్ భవనంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారు. ఆకతాయిలకు అడ్డాగా మారిపోయిందని వాపోయారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వాల్మీకి, కురుబ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం ఆపేయడం దుర్మార్గమని అన్నారు. చంద్రబాబు గారి పై కోపం ఉంటే బిసిల పై చూపించడం ఎంటి? వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కురబలకు ఒక్క ప్రయోజనం కూడా జరగలేదు. కార్పొరేషన్ ద్వారా ఒక్క లోన్ అందలేదు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం ఆగిపోతే కురుబ కార్పొరేషన్ చైర్మన్ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. టీడిపి అధికారం వచ్చిన వెంటనే మూడు నెలల్లో భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు.

**బిసి రిజర్వేషన్లు తగ్గించిన ఏకైక సిఎం జగన్**

చరిత్ర లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించిన సిఎం ఒక్క జగన్ మాత్రమేనని లోకేష్ పేర్కొన్నారు. 10 శాతం రిజర్వేషన్లు కట్ చెయ్యడం వలన బీసీలు స్థానిక సంస్థల్లో వేలాదిగా పదవులు కోల్పోయారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై అందరూ మాట్లాడాలని అన్నారు. బిసిలకు న్యాయం చేసేందుకు పార్టీలో బీసీ సాధికార సమితి ఏర్పాటు చేశాం. బీసీల ఆర్థిక, రాజకీయ అభివృద్ధి కోసం అండగా నిలుస్తామని తెలిపారు.

**కుప్పం అరాచకాలకు పెద్దిరెడ్డేకారణం!**

కుప్పంలో ఎప్పుడూ ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు ఇదివరకెన్నడూ లేవని లోకేష్ తెలిపారు. కుప్పంలో జరుగుతున్న అరాచకాలకు పెద్ది రెడ్డే కారణం. టిడిపి కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టే వారికి చక్ర వడ్డీ తో సహా చెల్లిస్తా. భయం నా బయోడేటాలో లేదు. మర్డర్ కేసు తో సహా అన్ని కేసులు నాపై పెట్టారు. ఏం చేయగలిగారని యువనేత ప్రశ్నించారు.

**కుప్పం నియోజకవర్గంలో వైసిపి అరాచకపర్వం**

**టిడిపి అభిమానులకు ఇళ్లు రావు, బిల్లులు ఇవ్వరు**

కుప్పం నియోజకవర్గంలో అరాచకాలకు అంతూపొంతూ లేకుండా పోతోంది. టిడిపి యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఆయనను చూసేందుకు వచ్చిన పలువురు టిడిపి అభిమానులను కదిలించినపుడు వైసిపి సైకోలు తమను ఏవిధంగా ఇబ్బందులు పెడుతున్నది కళ్లకు కట్టారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా తమ దేవుడు



చంద్రబాబును వదిలేది లేదని వారంటున్నారు.

**టిడిపి వాడ్నని ఇల్లు ఇవ్వమన్నారు!**

జనార్ధన్, రామకుప్పం మండలం బాలంపల్లి.

నేను విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన వాడ్ని, తెలుగుదేశం పార్టీ అభిమానిని. టిడిపి వాడివి కాబట్టి ఇల్లు ఇవ్వమని ఖరాకండీగా చెప్పారు. అయినా నేనేమీ బాధపడటం లేదు. రాష్ట్రంలో ఎక్కడో మారుమూలన ఉన్న మా కుప్పాన్ని చంద్రన్న పెద్ద పట్టణాల మాదిరి అభివృద్ధి చేశారు. మా ప్రాంతానికి సంబంధించినంత వరకు ఆయన దేవుడు. ఇక్కడ నివసించే ప్రతివారు రుణపడి ఉంటాం. మళ్లీ చంద్రన్న వస్తేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.

**ఓటేయులేదని బిల్లులు నిలిపివేశారు!**

యంబి జయమ్మ, బెగ్గినపల్లి, శాంతిపురం మండలం

చంద్రబాబు ప్రభుత్వంలో ఇళ్లు వచ్చింది. జగన్‌కు ఓటు వేయలేదని బిల్లు రాకుండా చేశారు. గోడల వరకు వచ్చిన ఇంటిని ఇప్పటికీ పూర్తికాలేదు. నెలకు రూ.2 వేలు ఇచ్చి అద్దెంట్లో ఉంటున్నా, భర్త కూడా లేడు. చంద్రబాబు సీఎం అయ్యాక నా ఇళ్లు పూర్తవుతుందని ఆశిస్తున్నా. (ఇంటి వద్ద దించిన ఫోటో ఉంది.)

**గిట్టుబాటు ధరలు లేక అన్నదాతల ఇక్కట్లు**

**లోకేష్ ఎదుట రైతుల ఆవేదన**

అప్పోసొప్పో చేసి వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి పంట పండించినా గిట్టుబాటు ధర రావడంలేదని కుప్పం నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులు వాపోయారు. యువగళం పాదయాత్రలో భాగంగా లోకేష్ రైతులను కలిసినపుడు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

**గిట్టుబాటు ధర లేదయ్యా!**

**రాజమ్మ, మునిరత్న, టమోటా రైతు కుటుంబం, గణేష్ క్రాస్**



రూ.50,000 పెట్టుబడితో టమోటా సాగు చేశాను. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక నష్టపోయాం. అసలే పీకల్లోతు అప్పుల్లో ఉంటే మోటార్లకు మీటర్లు పెడతామంటున్నారు. అసలే తమ పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటే కొత్తకొత్త భారాలు మోపడం దారుణం. మాకు ఈ కష్టాలు తప్పాలంటే చంద్రబాబు మళ్లీ సిఎం కావాలి. ఆయన   వస్తేనే మాలాంటి వారికి మేలు జరుగుతుంది.

**ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయంలేదు**

**సంద్రప్పకొలుసు మునెల్లప్ప, కడపల్లి.**

50 సెంట్ల పొలంలో రూ.15 వేలు పెట్టుబడి పెట్టి దిక్కుళ్లు సాగుచేశాను. కల్తీ విత్తనాల వల్ల కాయసైజు రాలేదు. పండిన అరకొర పంట కూడా పుచ్చులు ఏర్పడ్డాయి. ప్రభుత్వంనుంచి ఎటువంటి సాయం అందలేదు.(హెడ్డి పిక్ ఉంది లోకేష్ గారితో)

**ఉన్నత చదువులు చదివినా ఉద్యోగం లేదు**

**లోకేష్ ఎదుట నిరుద్యోగ యువతి ఆవేదన**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి జసందర్భంగా పలువురు విద్యార్థులు, నిరుద్యోగులు లోకేష్ ను కలిసి తమ ఆవేదన వెళ్లబుచ్చుతున్నారు. బయోటెక్నాలజీ చదివినా ఉద్యోగం లేదు. పూజ, బయోటెక్ విద్యార్థి, కె.గొల్లపల్లి, పొగురుపల్లి పంచాయతీ, గుడిపల్లి మండలం. నేను బయోటెక్నాలజీ చదివా. కానీ ప్లేస్ మెంట్ రాలేదు. ఇంటర్న్ షిప్ చేసినా ప్లేస్ మెంట్ చూపించలేదు. నేను చదివిన చదువుకు సంబంధం లేని ఆర్బీకే కేంద్రంలో ఉద్యోగం చేసుకోండి అంటున్నారు. ఎంతో ఖర్చు పెట్టి ఉన్నత చదువు చదువుకుని ఖాళీగా కూర్చున్నా.

**చంద్రబాబు సీఎం అయితేనే నావంటి వారికి ఉద్యోగాలు వస్తాయి.**

అరకొర ఫీజు రీఎంబర్స్ మెంట్ తో చదువుకు దూరం

అబ్దుల్, ఫిజియోథెరపీ విద్యార్థి

నేను పిఇఎస్ మెడికల్ కాలేజి ఫిజియోథెరపీ 3వ సంవత్సరం చదువుతున్నా. కౌన్సిలింగ్ లో సీటు వచ్చినా ఆర్థిక భారం తప్పడం లేదు. అరకొర రీఎంబర్స్ మెంట్ వల్ల ఆర్థికంగా భారంపడి మొదటి సంవత్సరంలో జాయిన్ అయిన విద్యార్థులు రెండో సంవత్సరంలోకి వచ్చే సరికి 40 శాతం మంది చదువు మధ్యలో మానేస్తున్నారు. పూర్తిగా ఫీజు రీయింబర్స్ మెంట్ మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని గతంలో జగన్ ఇచ్చిన హామీ అమలు కావడం లేదు. బస్సు సౌకర్యం కూడా సరిగా లేదు.

**మాటతప్పిన జగన్‌పై పోరాడండి!**

**పాదయాత్ర సందర్భంగా బిసిలతో లోకేష్ ముఖాముఖి**



తాను అధికారంలోకి వచ్చిన రాగానే వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తానని హామీనిచ్చిన జగన్ మాటతప్పి, మడమ తిప్పాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. బీసీలకు జగన్ రెడ్డి చేస్తున్న మోసాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. రెండవ రోజు పాదయాత్రలో భాగంగా కుప్పం నియోజకవర్గంలోని, శివరామపురంలో నిర్వహించిన బీసీలతో నిర్వహించిన ముఖాముఖిలో  లోకేష్ మాట్లాడారు. "బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ఎన్టీఆర్ ఇచ్చారు. దానిని చంద్రబాబు 34శాతానికి పెంచారు. కానీ వైసీపీ వచ్చాక రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. మనం అధికారంలోకి వచ్చాక బీసీలకు కావాల్సిన అవసరాలన్నీ తీరుస్తాం. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు చంద్రన్న బీమా రూ.5లక్షలు ఇచ్చారు. దాన్ని రూ.10లక్షలు చేస్తానని 2019లో జగన్ హామీ ఇచ్చారు. జగన్ రెడ్డి పాదయాత్ర చేసి అక్కా చెల్లి, అవ్వ, తాత అని ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే బీమాను రద్దు చేశారు. చంద్రన్న బీమాపై చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకుంటారు. వడ్డెర్లు క్వారీలు తవ్వుకునే అవకాశాన్ని చంద్రబాబు ఇచ్చారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి వడ్డెర్ల పొట్టలు కొట్టారు. వడ్డెర్లంతా జగన్ రెడ్డి దుర్మార్గపు చర్యలపై కడుపమంటతో ఉన్నారు. జగన్ రెడ్డి తన పాదయాత్రలో ఉపకులాల వారీగా కార్పొరేషన్లు ఇచ్చి బీసీలను ఆదుకుంటానన్నాడు. ఈ 3.8 సంవత్సరాల్లో బీసీల్లో ఒక్కరికైనా సబ్సిడీ లోన్ ఇచ్చాడా? కనీసం ఒక్క సైకిల్ కొనడానికైనా రుపాయి రుణం ఇచ్చాడా? కుల వృత్తులను ప్రోత్సహించడం చంద్రబాబు కల. పెరిగిన టెక్నాలజీని ఆధారంగా చేసుకుని బీసీలను అభివృద్ధి చేయాలని ఆయన చూస్తున్నారు. ఆదరణ పథకం ద్వారా రజకులకు వాషింగ్ మెషీన్లు ఇచ్చాం. బీసీ కార్పొరేషన్ల ద్వారా దామాషా ప్రకారం నిధులు కేటాయించి, కుల వృత్తుల పనిముట్లు అందిస్తాం. కొల్లు రవీంద్ర బీసీ మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గానికి కోటి రూపాయలు కేటాయించారు. వైసీపీ పాలనలో ఏ విధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను అటకెక్కించారో చూస్తున్నాం. పాత వాటిని పూర్తిచేయడం లేదు, కొత్తవాటిని నిర్మించడం లేదు. మనం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మీరు కోరిన చోట కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తాం. నిర్మాణం మధ్యలో ఆగిపోయిన కమ్యూనిటీ హాళ్లను పూర్తి చేస్తాం.